NE click
ePaper
www.shanmukhavelugu.com

షణ్ముఖ
SHANMUKHAVELUGU
వెలుగు
ప్రతి వార్త వెలుగు వైపు
తెలుగు దినపత్రిక

RNI : APTEL / 2023 / 89152

Good for Health
Best for Readers
PL.NO.IR/RNP/SV/26/2026

సంపుటి : 03 సంచిక : 257
బుధవారం 30 సెప్టెంబర్ 2026 పేజీలు 8 వెల : రూ.3

Printed by Ongole. Published From Ongle, Nellore, Guntur, Markapur, Bapatla.

చంద్రబాబు విజన్, మోదీ సహకారంతో గ్రామీణ ప్రగతి పరుగులు పెడుతోంది



'పల్లె పండుగ 3.0' కార్యక్రమం ప్రారంభం
రూ.1.30 లక్షల కోట్లతో గ్రామీణ ప్రాంతాల్లో అభివృద్ధి పనులు చేపడతామన్న పవన్
గత ప్రభుత్వంతో పోలిస్తే పది రెట్ల వేగంతో అభివృద్ధి చేస్తున్నామని వెల్లడి
రూ.11,085 కోట్లతో సీసీ, బీటీ రోడ్లు, మినీ గోకులాలు, పండ్ల తోటల నిర్మాణం
అభివృద్ధి పనుల నాణ్యతను ప్రజలే పర్యవేక్షించాలని పిలుపు

ఏపీ విద్యా సంస్కరణలకు సింగపూర్ ప్రశంసలు.. లోకేశ్‌కు షణ్ముగం కితాబు

ఏపీ విద్యాశాఖ మంత్రి లోకేశ్‌తో సింగపూర్ హోం మంత్రి షణ్ముగం భేటీ
రాష్ట్రంలో విద్యా సంస్కరణలను ప్రశంసించిన సింగపూర్ మంత్రి
మాదకద్రవ్యాల నియంత్రణ, విద్యారంగంలో ఏపీకి సహకారం అందిస్తామని హామీ
ఏపీ ఐటీఐలను సింగపూర్ ఐటీఈతో అనుసంధానించాలని నిర్ణయం
డ్రాపౌట్లను సున్నా శాతానికి తగ్గించాలని షణ్ముగం సూచన





పల్లె పండుగ 3.0 ప్రారంభం..

- గ్రామాలకు రూ.11,085 కోట్లు: సీఎం చంద్రబాబు
- ఉదయగిరిలో 'పల్లె పండుగ-3' కార్యక్రమాన్ని ప్రారంభించిన సీఎం చంద్రబాబు
- రాష్ట్రవ్యాప్తంగా గ్రామీణ రోడ్ల అభివృద్ధికి రూ.1,185 కోట్లు కేటాయించినట్లు ప్రకటన
- గత ప్రభుత్వ ఐదేళ్ల పాలనతో తమ రెండేళ్ల పాలనను పోల్చిన ముఖ్యమంత్రి
- వెలిగొండ ఫేజ్-2 పూర్తితో పాటు ఉదయగిరి ప్రాంతానికి పలు ప్రాజెక్టులు మంజూరు
- సంక్షేమం, అభివృద్ధి, సుపరిపాలనే ఎన్డీయే ప్రభుత్వ మంత్రమని స్పష్టీకరణ



మీ వెంట మేముంటాం..

స్థానిక సంస్థ ఎన్నికలను ధైర్యంగా ఎదుర్కొందాం
పదవి కాలం ముగిసినా ప్రజా సేవలో నిమగ్నం అవ్వండి
వెన్నుపోటు పార్టీ నేతలకు వెన్నులో వణుకు పుట్టేలా పనిచేయాలంటూ ప్రసంగం





(షణ్ముఖ వెలుగు, ఉలవపాడు, సెప్టంబర్ 28)

గుడ్లూరు మండల వైయస్ఆర్ సీపీ విస్తృత స్థాయి సమావేశంలో మాజీ ఎమ్మెల్యే, నియోజకవర్గ వైఎస్ఆర్ సీపీ ఇన్చార్జి బుర్రా మధుసూదన్ యాదవ్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా బుర్రా మధుసూదన్ యాదవ్ మాట్లాడుతూ స్థానిక సంస్థ ఎన్నికల్లో ప్రతీ గ్రామం నుండి పోటీ చేయాలని, మీ వెంట మేముంటామని అన్నారు. ఎలక్షన్ కౌంటింగ్ మొదలైనప్పుడు గుడ్లూరు మండలం లెక్కింపుకు వచ్చినప్పుడు కూటమి నాయకులలో భయం మొదలవుతుంది. ఎందుకంటే గుడ్లూరు మండలం వైయస్సార్సీపి గుండె అని అన్నారు. రాష్ట్రవ్యాప్తంగా మనం మోసపోయాం అని ప్రజలు అనుకుంటున్నారు చంద్రబాబు నాయుడు గారు సూపర్ సిక్స్ పథకాలు అమలు చేయరు, కన్ఫ్యూజన్ రాజకీయాలు చేయొద్దు రేపు జరగబోయే ఎలక్షన్ మీది... గెలవాల్సింది మీరు.. ఈ బుర్రా మధుసూదన్ యాదవ్ మీకు అండగా ఉంటానని తెలియ చేస్తున్నానని అన్నారు. నియోజకవర్గంలో గ్రామస్థాయి నుంచి మండల స్థాయి నుంచి నియోజకవర్గ స్థాయి నుంచి ఎమ్మెల్యే స్థాయి వరకు దోచుకో.. దాచుకో.. పంచుకో ..అనే విధానంలోనే ఉన్నారని అన్నారు. అలాగే జగనన్న అభిమానించే ప్రతి అభిమాని నాకు అభిమానే అని ప్రతి ఒక్కరు గుర్తుంచుకోవాల్సిందిగా కోరుతున్నాను. కష్టకాలంలో పార్టీకి అండగా నిలిచిన ప్రతీ కార్యకర్త వెంట మేముంటామని అన్నారు. రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో ప్రతీ గ్రామంలో పార్టీ తరుపున పోటీ చేసి విజయం సాధించాలని పిలుపునిచ్చారు. గత ఐదు సంవత్సరాలలో మనం చేసిన అభివృద్ధి, సంక్షేమ పాలనను ప్రజలకు తెలియజేస్తూ, నేడు కూటమి ప్రభుత్వం చేసిన అరాచక పాలనను ప్రజలకు వివరించాలని అన్నారు. ఈ స్థానిక సంస్థల గెలుపు రేపు కందుకూరు నియోజకవర్గ నా గెలుపుకు పునాది అని అన్నారు. అనంతరం ఇటు వలె ఎంపిపి గా పనిచేసి పదవి కాలం పూర్తయిన సందర్భంగా గుడ్లూరు ఎంపీపీ పులి రమేష్ గారిని,కో ఆప్షన్ సభ్యులు షేక్ రషీద్ గారిని ఘనంగా సన్మానించడం జరిగింది.అలాగే వైయస్సార్సీపి పార్టీ గుర్తింపు కార్డులను నాయకులకు కార్యకర్తలకు అందించడం జరిగింది. ఈ కార్యక్రమంలో గుడ్లూరు మండల వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

పొన్నలూరు పోలీస్టేషన్లో తనిఖీ చేసిన డిఎస్పీ





(షణ్ముఖ వెలుగు, పొన్నలూరు, సెప్టంబర్ 29)

స్థానిక పోలీస్ స్టేషన్‌ను మంగళవారం కందుకూరు డి.ఎస్.పి బాలసుబ్రమణ్యం ఆకస్మిక తనిఖీ చేశారు. తదుపరి వివిధ రికార్డులను పరిశీలించి వాటి నిర్వహణలో తీసుకోవలసిన చర్యల గురించి వివరించారు. దీర్ఘకాలంగా పెండింగ్ లో ఉన్న కేసులను త్వరి తగతిన పరిష్కరించాలని సూచించారు అనంతరం స్టేషన్ పరిసరాలు వసతులు లను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో సిఐ వైవి రమణయ్య, ఎస్ఐ సత్యనారాయణ, సిబ్బంది పాల్గొన్నారు.

మొదటిపేజీ తరువాయి

చంద్రబాబు విజన్, మోదీ సహకారంతో గ్రామీణ ప్రగతి పరుగులు పెడుతోంది

(షణ్ముఖ వెలుగు, అమరావతి,సెప్టెంబర్ 29)

రాష్ట్రంలోని గ్రామీణ ప్రాంతాల స్వరూపాన్ని మార్చే లక్ష్యంతో చేపట్టిన 'పల్లె పండుగ 3.0' కార్యక్రమం నెల్లూరు జిల్లా ఉదయగిరి నియోజకవర్గంలో మంగళవారం లాంఛనంగా ప్రారంభమైంది. రామాపురంలో జరిగిన ఈ భారీ బహిరంగ సభకు ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి, పంచాయతీరాజ్ శాఖ మంత్రి పవన్ కల్యాణ్ ముఖ్య అతిథులుగా హాజరయ్యారు.

ఈ సందర్భంగా పవన్ కల్యాణ్ మాట్లాడుతూ.. గ్రామీణాభివృద్ధికి కూటమి ప్రభుత్వం ఇస్తున్న ప్రాధాన్యతను, భవిష్యత్ ప్రణాళికలను ఆవిష్కరించారు. రాబోయే సంవత్సరాల్లో పంచాయతీరాజ్, గ్రామీణ నీటి సరఫరా విభాగాల ద్వారా రాష్ట్రంలో ఎన్నడూ లేని విధంగా రూ.1.30 లక్షల కోట్లతో అభివృద్ధి పనులు చేపట్టబోతున్నామని ప్రకటించారు.

గత ప్రభుత్వంతో పోలిస్తే పది రెట్ల అభివృద్ధి

ఈ సందర్భంగా గత వైసీపీ ప్రభుత్వ పాలనతో ప్రస్తుత కూటమి ప్రభుత్వ పనితీరును పవన్ కల్యాణ్ పోల్చిచూపారు. "వైసీపీ ప్రభుత్వం ఐదేళ్లలో 880 కిలోమీటర్ల సీసీ రోడ్లు నిర్మిస్తే, మేము కేవలం రెండేళ్లలోనే దానికి పది రెట్లు ఎక్కువగా దాదాపు 9,000 కిలోమీటర్లకు పైగా పూర్తి చేశాం. వారు 304 మినీ గోకులాలు నిర్మిస్తే, మేము 30,000కు పైగా నిర్మించాం. 304 ఎక్కడ, 30,000 ఎక్కడో ప్రజలు ఆలోచించాలి" అని అన్నారు. సీఎం చంద్రబాబు దార్శనికత, ప్రధాని నరేంద్ర మోదీ సహకారంతో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల సమన్వయంతో గ్రామీణ ప్రగతిని పరుగులు పెట్టిస్తున్నామని తెలిపారు.

రూ.11,085 కోట్లతో 'పల్లె పండుగ 3.0'

'పల్లె పండుగ 3.0' కార్యక్రమాన్ని రూ.11,085 కోట్ల బడ్జెట్‌తో ప్రారంభిస్తున్నట్లు పవన్ కల్యాణ్ ప్రకటించారు. ఇందులో కేంద్రం వాటా రూ.5,400 కోట్లు కాగా, రాష్ట్ర ప్రభుత్వం రూ.5,700 కోట్లు భరిస్తోందని వివరించారు. ఈ నిధులతో 6,000 కిలోమీటర్ల సీసీ రోడ్లు, 9,500 కిలోమీటర్ల బీటీ రోడ్లు, 22,500 మినీ గోకులాలు, 50 వేల ఎకరాల్లో పండ్ల తోటలు, వెయ్యి కిలోమీటర్ల డ్రైన్లు, గ్రామ పంచాయతీ భవనాలు, బస్ షెల్టర్లు, రచ్చబండలు వంటి అనేక పనులు చేపట్టనున్నట్లు తెలిపారు. చారిత్రక ప్రాధాన్యత, వలసల సమస్య కారణంగానే ఉదయగిరిని ఈ కార్యక్రమానికి వేదికగా ఎంచుకున్నామని స్పష్టం చేశారు.

ఉదయగిరి అభివృద్ధికి ప్రత్యేక ప్రణాళికలు

ఉదయగిరి నియోజకవర్గానికి మహర్దశ పట్టబోతోందని పవన్ కల్యాణ్ అన్నారు. ఫ్లోరైడ్ సమస్య పరిష్కారానికి గతంలో నిలిచిపోయిన సుజలా స్రవంతి పథకాన్ని రూ.52 కోట్లతో పునరుద్ధరించి 381 పనులు చేపట్టనున్నట్లు హామీ ఇచ్చారు. ఉదయగిరి కోటకు వెళ్లేందుకు రూ.2.5 కోట్లతో రహదారి మంజూరు చేస్తున్నామని, అటవీ అనుమతులు త్వరగా పొందేలా అధికారులను ఆదేశిస్తున్నామని తెలిపారు. ఉదయగిరి కోటను హెరిటేజ్, ఎకో టూరిజం కేంద్రంగా అభివృద్ధి చేసేందుకు డీపీఆర్ సిద్ధం చేసి, కేంద్ర ప్రభుత్వ పథకాల ద్వారా నిధులు సమీకరిస్తామని వెల్లడించారు.

అభివృద్ధిలో ప్రజల భాగస్వామ్యం ముఖ్యం

అభివృద్ధి పనుల్లో నాణ్యత, పారదర్శకతకు పెద్దపీట వేస్తున్నామని, ఇందులో ప్రజల భాగస్వామ్యం అత్యంత కీలకమని పవన్ కల్యాణ్ పిలుపునిచ్చారు. "మీ గ్రామంలో జరుగుతున్న పనులను ప్రజలు తమవిగా భావించి పర్యవేక్షించాలి. కాంట్రాక్టర్లు నాణ్యతగా పనిచేస్తున్నారా లేదా అని గమనించాలి. లోపాలు కనిపిస్తే అధికారుల దృష్టికి తీసుకెళ్లాలి. అవసరమైతే సోషల్ ఆడిట్ నిర్వహిస్తాం. వెచ్చించే ప్రతి రూపాయి సద్వినియోగం కావాలి" అని కోరారు.

రైతుల కోసం డొంక రోడ్ల నిర్మాణానికి పైలట్ ప్రాజెక్ట్ ప్రారంభిస్తున్నామని, గిరిజన ఆవాసాలకు రహదారి సౌకర్యం కల్పించడానికి ప్రాధాన్యత ఇస్తున్నామని పవన్ కల్యాణ్ వివరించారు. ఈ కార్యక్రమానికి అపూర్వ స్వాగతం పలికిన ప్రజలకు, విజయవంతం చేసిన అధికారులకు ఆయన ధన్యవాదాలు తెలిపారు.

ఏపీ విద్యా సంస్కరణలకు సింగపూర్ ప్రశంసలు.. లోకేశ్‌కు షణ్ముగం కితాబు

(షణ్ముఖ వెలుగు, అమరావతి,సెప్టెంబర్ 29)

ఆంధ్రప్రదేశ్ విద్యావ్యవస్థలో రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెడుతున్న వినూత్న సంస్కరణలను సింగపూర్ ప్రభుత్వం ప్రశంసించింది. రాష్ట్ర విద్యావ్యవస్థ బలోపేతానికి తమ వంతు పూర్తి సహకారం అందిస్తామని సింగపూర్ హోం, న్యాయశాఖల మంత్రి కె. షణ్ముగం హామీ ఇచ్చారు. మంగళవారం తిరుమలలో ఆంధ్రప్రదేశ్ ఐటీ, విద్యాశాఖ మంత్రి నారా లోకేశ్‌తో ఆయన భేటీ అయ్యారు.

శ్రీవారి దర్శనం అనంతరం ఇరువురు నేతలు రాష్ట్ర అభివృద్ధి, విద్యా సంస్కరణలు, మాదకద్రవ్యాల నివారణ వంటి కీలక అంశాలపై సుదీర్ఘంగా చర్చించారు. రాష్ట్రంలో ప్రభుత్వం చేపడుతున్న వివిధ కార్యక్రమాలను, ముఖ్యంగా విద్యారంగంలో తీసుకువస్తున్న విప్లవాత్మక మార్పులను మంత్రి లోకేశ్ వివరించారు. ప్రభుత్వ పనితీరుతో పాటు విద్యకు ఇస్తున్న ప్రాధాన్యతను మంత్రి షణ్ముగం ఈ సందర్భంగా అభినందించారు.పాఠశాలల్లో డ్రాపౌట్ రేటును సున్నా శాతానికి తగ్గించడంపై ప్రత్యేక దృష్టి సారించాలని మంత్రి షణ్ముగం సూచించారు. బడి మానేసే పిల్లలే భవిష్యత్తులో మాదకద్రవ్యాల బారిన పడే ప్రమాదం ఉందని ఆయన పేర్కొన్నారు. మాదకద్రవ్యాల నిర్మూలనకు సింగపూర్ తరహా కఠిన చట్టాలు అవసరమని అభిప్రాయపడుతూ, డ్రగ్స్ రహిత ఏపీ నిర్మాణానికి తమ సహకారం అందిస్తామని తెలిపారు. ప్రభుత్వ పాఠశాలలను బలోపేతం చేస్తున్న తీరును మంత్రి లోకేశ్ వివరించగా, ఏపీలోని ప్రభుత్వ పాఠశాలలను స్వయంగా సందర్శించేందుకు మంత్రి షణ్ముగం ఆసక్తి వ్యక్తం చేశారు. అలాగే, యువతకు ఉపాధి ఆధారిత నైపుణ్య శిక్షణ అందించే లక్ష్యంతో ఏపీలోని ఐటీఐలను సింగపూర్‌కు చెందిన 'ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నికల్ ఎడ్యుకేషన్' (ఐటీఈ)తో అనుసంధానించేందుకు పరస్పరం సహకరించుకోవాలని ఇరువురు నేతలు నిర్ణయించారు.

పల్లె పండుగ 3.0 ప్రారంభం..

(షణ్ముఖ వెలుగు, అమరావతి,సెప్టెంబర్ 29)

రాష్ట్రంలోని పల్లెల్లో నవోదయానికి నాంది పలుకుతూ ఎన్డీయే ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా 'పల్లె పండుగ-3' కార్యక్రమానికి శ్రీకారం చుట్టింది. నెల్లూరు జిల్లా ఉదయగిరి నియోజకవర్గం రామాపురంలో జరిగిన సభలో ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ ఈ కార్యక్రమాన్ని లాంఛనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా రాష్ట్రవ్యాప్తంగా గ్రామీణ ప్రాంతాల్లో మౌలిక వసతుల కల్పన కోసం రూ.11,085 కోట్లతో అభివృద్ధి పనులను ప్రారంభిస్తున్నట్లు సీఎం చంద్రబాబు ప్రకటించారు. డబుల్ ఇంజన్ సర్కార్ జెట్ స్పీడ్‌తో రాష్ట్రాన్ని ప్రగతి పథంలో నడిపిస్తోందని ఆయన ధీమా వ్యక్తం చేశారు.

ఈ సందర్భంగా చంద్రబాబు మాట్లాడుతూ.. "2024 ఎన్నికల్లో ప్రజలు మాపై ఉంచిన నమ్మకాన్ని నిలబెట్టుకున్నాం. మీరు వేసిన ఒక్క ఓటు కూడా వృథా కాలేదు. సంక్షేమం, అభివృద్ధి, సుపరిపాలనతో రాష్ట్రాన్ని తిరిగి గాడిలో పెట్టాం. నా అనుభవం, పవన్ కల్యాణ్ గారి ఉత్సాహం, కేంద్ర ప్రభుత్వ సహకారంతో రాష్ట్రాన్ని పునర్నిర్మిస్తున్నాం" అని తెలిపారు. గత ప్రభుత్వ హయాంలో గ్రామాలు విధ్వంసానికి గురయ్యాయని, రోడ్లు గుంతలమయమై, వీధి దీపాలు వెలగని దుస్థితి ఉండేదని ఆయన విమర్శించారు.

గ్రామీణ రోడ్ల నిర్మాణంలో రికార్డు

'పల్లె పండుగ-3'లో భాగంగా రాష్ట్రవ్యాప్తంగా 15,500 కిలోమీటర్ల బీటీ, సీసీ రోడ్ల నిర్మాణం చేపడుతున్నామని సీఎం వివరించారు. మరో రూ.2,700 కోట్లతో 6,000 కిలోమీటర్ల మేర సీసీ రోడ్లు నిర్మిస్తామని, ప్రతి ఇంటి ముందూ బురద లేని రోడ్లు ఉండేలా చూస్తామని హామీ ఇచ్చారు. గత వైసీపీ ప్రభుత్వం ఐదేళ్లలో కేవలం 880 కిలోమీటర్ల రోడ్లు వేస్తే, తమ ఎన్డీయే ప్రభుత్వం కేవలం రెండేళ్లలోనే 6,500 కిలోమీటర్ల రోడ్లు వేసి చరిత్ర సృష్టించిందని పోల్చి చెప్పారు. "అప్పుడు ఖర్చుపెట్టిన డబ్బులు దొంగల జేబుల్లోకి పోయాయి, ఇప్పుడు మేము ఖర్చుపెట్టే ప్రతి పైసా మీ ఊరిలో అభివృద్ధి రూపంలో కనిపిస్తోంది," అని చంద్రబాబు వ్యాఖ్యానించారు.

పవన్ నాయకత్వంలో పంచాయతీరాజ్ అద్భుతం

ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ నాయకత్వంలో పంచాయతీరాజ్ శాఖ అద్భుతమైన మార్పులు తీసుకొచ్చిందని సీఎం ప్రశంసించారు. రెండున్నర దశాబ్దాల తర్వాత 10,000 మందికి పదోన్నతులు కల్పించడం, నిలిచిపోయిన 15వ ఆర్థిక సంఘం నిధులు రూ.4,136 కోట్లు విడుదల చేయించడం వంటి విజయాలను ఆయన గుర్తుచేశారు. పంచాయతీరాజ్ శాఖకు 13 జాతీయ అవార్డులు రావడం పవన్ పనితీరుకు నిదర్శనమని కొనియాడారు.

ఉదయగిరికి వరాల జల్లు

ఉదయగిరి నియోజకవర్గ అభివృద్ధికి పలు కీలక ప్రాజెక్టులను ముఖ్యమంత్రి మంజూరు చేశారు.

65,000 ఎకరాలకు సాగునీరు అందించే పెద్దిరెడ్డిపల్లి రిజర్వాయర్ కాలువ పనులకు రూ.52.52 కోట్లు.90,000 ఎకరాలకు సాగునీరు, 2.35 లక్షల మందికి తాగునీరు అందించే సోమశిల హైలెవల్ కెనాల్ ఫేజ్-1 భూసేకరణకు రూ.85 కోట్లు.

రూ.3,876 కోట్ల పెట్టుబడితో 5,100 మందికి ఉద్యోగాలిచ్చే డిఫెన్స్ మాన్యుఫ్యాక్చరింగ్ హబ్‌గా ఉదయగిరిని తీర్చిదిద్దేందుకు అవసరమైన క్లియరెన్సులు.

కనిగిరిలోని 189 ఫ్లోరైడ్ గ్రామాల సమస్య పరిష్కారానికి రూ.100 కోట్లు.

వెలిగొండ ప్రాజెక్టు ఫేజ్-2ను పూర్తి చేసి ఈ ప్రాంతాన్ని సస్యశ్యామలం చేస్తామని హామీ ఇచ్చారు.

సంక్షేమం, అభివృద్ధి మా మంత్రం

ఎన్నికల్లో ఇచ్చిన 'సూపర్ సిక్స్' హామీలను నిలబెట్టుకున్నామని చంద్రబాబు తెలిపారు. తల్లికి వందనం, మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, ఉచిత గ్యాస్ సిలిండర్లు, రూ.4,000 పెన్షన్ వంటి పథకాలతో ప్రజలకు అండగా నిలుస్తున్నామన్నారు. రూ.10 లక్షల కోట్ల అప్పులతో వెంటిలేటర్‌పై ఉన్న రాష్ట్రాన్ని కేంద్ర ప్రభుత్వ సహకారంతో బయటకు తీసుకొచ్చామని పేర్కొన్నారు. రాష్ట్రానికి రూ.22 లక్షల కోట్ల పెట్టుబడులు ఆకర్షించామని, దీని ద్వారా యువతకు ఉపాధి అవకాశాలు పెరుగుతాయని చెప్పారు. అభివృద్ధికి ఎవరైనా అడ్డువస్తే ఉపేక్షించేది లేదని, సుస్థిర ప్రభుత్వంతోనే నిరంతర అభివృద్ధి సాధ్యమని ఆయన స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో మంత్రులు, ఎంపీలు, ఎమ్మెల్యేలు, ఉన్నతాధికారులు, పెద్ద సంఖ్యలో ప్రజలు పాల్గొన్నారు.

దేశ గతిని మార్చగల శక్తి యువత సొంతం యువత భవితకు భరోసా కార్యక్రమంలో జూలకంటి

(షణ్ముఖ వెలుగు, మాచర్ల టౌన్, సెప్టంబర్ 29)

దేశ గతిని మార్చగల శక్తి యువత సొంతం..ఉన్నతంగా చదివి, రాష్ట్ర ప్రభుత్వం అందజేస్తున్న సంక్షేమ పథకాలు, అవకాశాలను యువతరం అందిపుచ్చుకోవాలి అని ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మానందరెడ్డి ఉద్ఘాటించారు. మంగళవారం స్థానిక ఎస్‌కేబిఆర్, ఇంటర్ కళాశాల నందు నిర్వహించిన యువత భవితకు భరోసా కార్యక్రమంలో ముఖ్య అతిథిగా ఎమ్మెల్యే జూలకంటి పాల్గొన్నారు. ఈ సందర్భంగా యువతను ఉద్దేశించి ఆయన మాట్లాడుతూ కూటమి ప్రభుత్వంలో విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ నేతృత్వంలో విద్య వ్యవస్థ పై ప్రత్యేక దృష్టి సారిస్తున్నారని చెప్పారు. గతంలో ఎన్నడూలేని విధంగా విద్యలో వినూత్న సంస్కరణలు తీసుకొస్తున్నారని, యువతకు ఉద్యోగ, ఉపాధే లక్ష్యంగా అడుగులు పడుతున్నాయని చెప్పారు. మెగా డీఎస్సీ అంటూ దగా చేసిన ద్రోహి జగన్ రెడ్డి అని, 16,850 టీచర్ల పోస్టులు భర్తీ చేసిన ఘనత కూటమి ప్రభుత్వానిదే అని వెల్లడించారు. వైసీపీ మూకలు డీఎస్సీ పై విష ప్రచారం చేస్తూ, ఉపాధ్యాయులను ఘోరంగా అవమానించడం క్షమించరాని నేరమని ఆగ్రహం వ్యక్తం చేశారు. రెండు తెలుగు రాష్ట్రాల్లో టీడీపీ హయంలో దాదాపు 2 లక్షల 85 వేల మందికి ప్రభుత్వ టీచర్ ఉద్యోగాలు ఇచ్చిన ఘనత ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడికే దక్కుతోంది హర్షం వ్యక్తం చేశారు. జాబ్ క్యాలెండర్ అంటూ నమ్మ పలికిన వైసీపీ యువతను గంజాయి, డ్రగ్స్‌కు బానిసలుగా మార్చిందని మండిపడ్డారు. వైసీపీ ఎన్ని కుయుక్తులు పన్నినా యువత బంగారు భవితకు కూటమి ప్రభుత్వం, ముఖ్యమంత్రి చంద్రబాబు, ఉప ముఖ్యమంత్రి పవన్‌కళ్యాణ్, విద్యాశాఖ మంత్రి లోకేష్ నిరంతరం పాటుపడుతారని ధీమా వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ భారత్ కుమార్, ఇంటర్ కళాశాల ప్రిన్సిపల్ సింగంశెట్టి బాలయ్య, టీడీపీ నాయకులు కజ్జం సైదయ్య, కేశవరెడ్డి, పార్టీ పట్టణాధ్యక్షులు కొమెర దుర్గారావు, గుత్తి వెంకటరామిరెడ్డి, నేరేటి వీరస్వామి, తదితరులు పాల్గొన్నారు.






ప్రకాశం


మార్కాపురం


బాపట్ల

షణ్ముఖ
వెలుగు
ప్రతి వార్త వెలుగు వైపు — తెలుగు దినపత్రిక

30.09.26 బుధవారం

ఒంగోలు చరిత్ర తెలియజేసేందుకే ఉత్సవాలు

ఎమ్మెల్యే దామచర్ల జనార్దన్‌రావు



(షణ్ముఖ వెలుగు స్టాఫ్ రిపోర్టర్, ఒంగోలు, సెప్టెంబర్ 29)

భారీ వేడుకలకు సన్నాహాలు మినీ స్టేడియంలో సాంస్కృతి కార్యక్రమాలు నిర్వహణ జయప్రదం చేయాలని పార్టీ శ్రేణులకు ఎమ్మెల్యే దామచర్ల జనార్దన్‌రావు, ఎంపీ మాగుంట శ్రీనివాసులురెడ్డి పిలుపునిచ్చారు. ఒంగోలు చరిత్రను భావితరాలకు తెలియజేసేందుకు మన ఒంగోలు-మన పండుగ పేరిట ఉత్సవాలు నిర్వహిస్తున్నట్లు ఒంగోలు ఎమ్మెల్యే దామచర్ల జనార్దన్ రావు పేర్కొన్నారు. టిడిపి కార్యాలయం ఎన్టీఆర్ భవన్‌లో మంగళవారం ఒంగోలు నియోజకవర్గ విస్తృత స్థాయి సమావేశంలో ఒంగోలు పార్లమెంటు సభ్యులు మాగుంట శ్రీనివాసులురెడ్డితో కలిసి ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. కార్యక్రమానికి టిడిపి ఒంగోలు నగర అధ్యక్షులు బండారు మదన్ అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే దామచర్ల జనార్దన్‌రావు మాట్లాడుతూ ఒంగోలు పురపాలక సంఘం ఏర్పడి 150 సంవత్సరాలు అయిన సందర్భంగా గత రెండు నెలలుగా అనేక కార్యక్రమాలు చేపట్టామన్నారు. చర్చి సెంటర్లో అశోక స్థూపం ఏర్పాటు చేశామని, ఒంగోలు అభివృద్ధికి కృషి చేసిన మహనీయుల విగ్రహాలను కిమ్స్ హాస్పిటల్ జంక్షన్ వద్ద ఏర్పాటు చేశామన్నారు. ఆయా మహనీయుల కుటుంబ సభ్యులు అక్కడికి వచ్చి ఫోటోలు దిగి తనను అభినందించా రన్నారు. ఒంగోలు నగర ప్రజల ఆరోగ్య పరిరక్షణకు ▶మిగతా 4లో



150 సంవత్సరాల వేడుక ఏర్పాట్లు పరిశీలన

(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, సెప్టెంబర్ 29)

ఒంగోలు నగరంలోని మిని స్టేడియం నందు మంగళవారం సాయంత్రం, 30వ తేదీ జరగబోవు ఒంగోలు నగరపాలక సంస్థ 150 సంవత్సరాల ఘన చరిత్రను పూర్తి చేసుకున్న సందర్భంగా నిర్వహిస్తున్న ఈ ప్రతిష్టాత్మక ఒంగోలు ఉత్సవాలు వేడుకుల పనులను ఒంగోలు ఎమ్మెల్యే దామచర్ల జనార్దన్‌రావు ప్రజాప్రతినిధులు మరియు అధికారులతో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ చారిత్రక నగరమైన ఒంగోలు విశిష్టతను చాటిచెప్పే సమయం సమీపించింది. నాలుగు నెలలుగా విడతలవారీగా సాగుతున్న సంబరాలు ఏకమై అంబరాన్ని అంటే గడియ ఆసన్నమైంది. ఒంగోలు మున్సిపాలిటీ శతాబ్దిన్నర వేడుకల నిర్వహణకు నగరం సర్వసన్నద్ధమయింది. సరిగ్గా 150 ఏళ్ల క్రితం పురుడు పోసుకున్న మున్సిపాలిటీ ప్రస్థానాన్ని ప్రస్తావిస్తూ, ఈ ప్రయాణంలో సాధించిన మైలురాళ్లను ఘనంగా తెలియజేస్తూ, త్యాగానికీ పౌరుషానికీ ప్రతిభకు ప్రతీకలుగా నిలిచిన వారిని స్మరించుకుంటూ, నగర కీర్తిని సగర్వంగా చాటి చెప్పిన అసమాన్యులను గౌరవించుకుంటూ, ఆద్యంతం ఆహ్లాదకరంగా, సాంస్కృతిక కనువిందుగా చరిత్రలో చిరస్థాయిలో నిలిచేలా ఒంగోలు ఉత్సవాలు బుధవారం జరుగనున్నాయి తెలిపారు. స్థానిక మినీ స్టేడియంలో రేపు ఉదయం 9 గంటల నుంచి రాత్రి 11.00 గంటల వరకు ఈ కార్యక్రమాలు నిర్వహించేందుకు అధికారులు, ప్రజాప్రతినిధులు సమన్వయంతో ఏర్పాట్లు చేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీ మాగుంట శ్రీనివాసులురెడ్డి, జిల్లా కలెక్టర్ ఎ రాజాబాబు, సంతనూతలపాడు ఎమ్మెల్యే బి ఎన్ విజయ్ కుమార్, రాష్ట్ర సాంస్కృతిక కమిషన్ చైర్‌పర్సన్ పొడపాటి తేజస్విని, మున్సిపల్ కమిషనర్ వెంకటకృష్ణయ్య, తదితరులు పాల్గొన్నారు. ▶మిగతా 4లో

జడ్పీ బాలల పాఠశాలలో భారీ డ్రోన్ షో

మార్కాపురం జిల్లా కలెక్టర్ ఎం విజయ సునీత

రాయలసీమ, ప్రకాశం, మార్కాపురం ప్రాంతాలను అత్యంత కీలకమైన గ్లోబల్ ఉద్యాన హబ్‌గా తీర్చిదిద్దేందుకు ప్రభుత్వం చర్యలు

కరువును అధిగమించి రాయలసీమ ప్రాంతం ఏ విధంగా రూపురేఖలు మార్చుకొనుందో ఆకాశంలో రంగు, రంగుల డ్రోన్ కాంతుల ప్రదర్శన



(షణ్ముఖ వెలుగు స్టాఫ్ రిపోర్టర్, మార్కాపురం, సెప్టెంబర్ 29)

రాయలసీమ, ప్రకాశం, మార్కాపురం ప్రాంతాలు భారతదేశంలోనే అత్యంత కీలకమైన గ్లోబల్ హార్టికల్చర్ హబ్‌గా (ప్రపంచ ఉద్యాన కేంద్రం) రూపాంతరం చెందేలా ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ప్రతిష్టాత్మక అడుగులు వేస్తోంది. ఈ బృహత్తర ప్రాజెక్ట్ ప్రాముఖ్యతను, ప్రతిపాదిత ప్రణాళికలను ప్రజలకు యువతకు దృశ్యరూపంలో వివరించి, వారిలో విస్తృత అవగాహన

వైఎస్ఆర్సీపి నాయకులు కాకుమాను రాజశేఖర్ కి నివాళి

జగన్‌ను చూసేందుకు భారీగా తరలివచ్చిన వైసీపీ శ్రేణులు

(షణ్ముఖ వెలుగు స్టాఫ్ రిపోర్టర్, ఒంగోలు, సెప్టెంబర్ 29)

వైఎస్సార్సీపీ ప్రచార విభాగం రాష్ట్ర అధ్యక్షుడు, మాజీ లిడ్ క్యాప్ చైర్మన్ కాకుమాను రాజశేఖర్ కుటుంబాన్ని మాజీ ముఖ్యమంత్రి, వైసీపీ అధినేత వైయస్ జగన్ మంగళవారం పరామర్శించారు. కాకుమాను కుటుంబానిని అన్ని విధాల అండగా ఉంటానని ఈసందర్భంగా బరోసా ఇచ్చారు. ఒంగోలు క్లై పేటలోని వైఎస్సార్సీపీ ప్రచార విభాగం రాష్ట్ర అధ్యక్షుడు, మాజీ లీడ్ క్యాప్ ఛైర్మన్ దివంగత కాకుమాను రాజశేఖర్ నివాసానికి వెళ్లిన వైయస్ జగన్, ఆయన కుటుంబ సభ్యులను పరామర్శించారు. కాకుమాను రాజశేఖర్ మృతిపై వైఎస్ జగన్ తీవ్ర సంతాపం వ్యక్తం చేశారు. ఆయన కుటుంబ సభ్యులకు తన ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. ఈ కష్ట సమయంలో ధైర్యంగా ఉండాలని వారిని ఓదార్చారు. కాకుమాను రాజశేఖర్ పార్టీకి అందించిన సేవలను ఈ సందర్భంగా వైయస్ జగన్ గుర్తుచేసుకున్నారు. పార్టీ పట్ల నిబద్ధతతో, అంకితభావంతో ఆయన పనిచేశారని పేర్కొన్నారు. ఆయన మృతి పార్టీకి తీరని లోటని అన్నారు. రాజశేఖర్ కుటుంబం ఒంటరిది కాదని, వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ ఎల్లప్పుడూ వారికి అండగా ఉంటుందని వైయస్ జగన్ భరోసా ఇచ్చారు. కుటుంబానికి అవసరమైన అన్ని విధాలా సహాయ సహకారాలు అందిస్తామని తెలిపారు. కుటుంబ సభ్యులతో కొద్దిసేపు మాట్లాడి, వారికి ధైర్యం చెప్పిన అనంతరం వైయస్ జగన్ అక్కడి నుంచి తిరుగు ప్రయాణమయ్యారు. ఈ సందర్భంగా వైఎస్ జగన్ ను జిల్లా పార్టీ నుండి భారీ స్వాగతం లభించింది. పార్టీ జిల్లా అధ్యక్షులు డాక్టర్ బూచేపల్లి శివప్రసాద్‌రెడ్డి, ఒంగోలు పార్లమెంట్ అధ్యక్షులు చెవిరెడ్డి భాస్కరరెడ్డి, బత్తుల బ్రహ్మానందరెడ్డి, ఒంగోలు అసెంబ్లీ నియోజకవర్గ



కృష్ణా జలాలను కందుకూరుకు తరలించండి

సీఎం, డిప్యూటీ సీఎంకు ఎమ్మెల్యే ఇంటూరి విజ్ఞప్తి

తాగు, సాగు నీటి సమస్యల శాశ్వత పరిష్కారం కోసం వినతి

(షణ్ముఖ వెలుగు, కందుకూరు, సెప్టెంబర్ 29)

వెలుగొండ ప్రాజెక్టు నుంచి కృష్ణా జలాలను కందుకూరు నియోజకవర్గానికి తరలిస్తే సాగు, తాగునీటి సమస్యకు శాశ్వత పరిష్కారం దొరుకుతుందని కందుకూరు ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు ప్రభుత్వ పెద్దలకు విన్నవించారు. మంగళవారం ఉదయగిరి నియోజకవర్గ పర్యటనకు విచ్చేసిన ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్‌లకు ఎమ్మెల్యే నాగేశ్వరరావు వినతిపత్రం సమర్పించారు.

అన్ని చెరువులు నింపేలా.... నియోజకవర్గంలోని వలేటివారిపాలెం, లింగసముద్రం, కందుకూరు మండలాలకు పూర్తిస్థాయిలో సాగునీటిని అందించేందుకు సహకరించాలని ముఖ్యమంత్రికి ఎమ్మెల్యే వినతి పత్రం అందించారు. వెలిగొండ తూర్పు కాలువ 103వ కిలోమీటరు నుంచి ప్రత్యేక కాలువ ద్వారా మూడు మండలాల్లోని చెరువులను కృష్ణా జలాలతో నింపాలని కోరారు. వెలిగొండ తూర్పు కాలువ నుంచి సుమారు 100 కిలోమీటర్ల దూరం ప్రత్యేక కాలువ ఏర్పాటు చేసి, ఆ మధ్యలో ఇరువైపులా చెరువులకు నీటిని మళ్లించేలా చూడాలన్నారు. పాలేరు, మన్నేరు మధ్య ప్రాంతంలోని అన్ని చెరువులకు నీరు అందించగలిగితే శాశ్వతంగా సాగునీటి సమస్య పరిష్కారం అవుతుందని చెప్పారు. వలేటివారిపాలెం మండలం మొదలుకొని కందుకూరు మండలంలోని పలుకూరు ▶మిగతా 4లో



ఒంగోలు వైభవం చాటేలా

నేడు అంగరంగ వైభవంగా మున్సిపాలిటీ 150 ఏళ్ల వేడుకలు



(షణ్ముఖ వెలుగు స్టాఫ్ రిపోర్టర్, ఒంగోలు, సెప్టెంబర్ 29)

చారిత్రక నగరమైన ఒంగోలు విశిష్టతను చాటిచెప్పే సమయం సమీపించింది. నాలుగు నెలలుగా విడతలవారీగా సాగుతున్న సంబరాలు ఏకమై అంబరాన్ని అంటే గడియ ఆసన్నమైంది. ఒంగోలు మున్సిపాలిటీ శతాబ్దిన్నర వేడుకల నిర్వహణకు నగరం సర్వసన్నద్ధమయింది.

తరలిరానున్న అతిరథ మహారథులు

వివిధ సాంస్కృతిక కార్యక్రమాలు, ఒంగోలు గిత్తల ప్రదర్శనతో సంబరాలు

ఉదయం 9 నుంచే ప్రారంభం

రాత్రి 10.15 గంటలకు క్రాకర్స్ షోతో ముగింపు

అల్పాహారం, భోజనాలు అన్నీ అక్కడే

ప్రజలందరూ తరలిరావాలి

కలెక్టర్ రాజాబాబు, ఎంపీ మాగుంట, ఎమ్మెల్యే జనార్దన్, తేజస్వినీ పిలుపు

విద్యా కమిటీల్లో టీడీపీ మద్దతుదారుల హవా 237 పాఠశాలలో గాను 231 మంది విజయం

కొత్త చైర్మన్, వైస్ చైర్మన్, సభ్యులకు ఎమ్మెల్యే ఏలూరి అభినందనలు

(షణ్ముఖ వెలుగు, పర్చూరు, సెప్టెంబర్ 29)

పాఠశాల విద్యా కమిటీల ఎన్నికల్లో టీడీపీ మద్దతుదారులు అధిక సంఖ్యలో విజయం సాధించారు. పర్చూరు నియోజకవర్గ వ్యాప్తంగా 237 పాఠశాలగాను ఒక పాఠశాలలో ఎన్నిక వాయిదా పడగా 231 మంది తెలుగుదేశం పార్టీ మద్దతుదారులు విజయం సాధించారు. పర్చూరు నియోజకవర్గ పరిధిలోని పర్చూరు, యద్దనపూడి, కారంచేడు, చిన్నగంజాం, ఇంకొల్లు, మార్టూరు మండలాల్లోని పాఠశాలల్లో జరిగిన ఎన్నికల్లో టీడీపీ మద్దతుదారులు గణనీయ సంఖ్యలో గెలుపొందారు. పర్చూరు మండలంలో 45 పాఠశాలలకు గాను 44 చోట్ల టీడీపీ మద్దతుదారులు విజయం సాధించారు. చెరుకూరు పాఠశాలలో ఎన్నిక వాయిదా పడింది. యద్దనపూడి ▶మిగతా 4లో



ఒంగోలు వైభవం చాటేలా నేడు అంగరంగ వైభవంగా మున్సిపాలిటీ 150 ఏళ్ల వేడుకలు

సరిగ్గా 150 ఏళ్ల క్రితం పురుడు పోసుకున్న మున్సిపాలిటీ ప్రస్థానాన్ని ప్రస్తావిస్తూ, ఈ ప్రయాణంలో సాధించిన మైలురాళ్లను ఘనంగా తెలియజేస్తూ, త్యాగానికీ పౌరుషానికీ ప్రతిభకు ప్రతీకలుగా నిలిచిన వారిని స్మరించుకుంటూ, నగర కీర్తిని సగర్వంగా చాటి చెప్పిన అసమాన్యులను గౌరవించుకుంటూ, ఆద్యంతం ఆహ్లాదకరంగా, సాంస్కృతిక కనువిందుగా చరిత్రలో చిరస్థాయిలో నిలిచేలా ఒంగోలు ఉత్సవాలు బుధవారం జరుగనున్నాయి. స్థానిక మినీ స్టేడియంలో ఉదయం 9 గంటల నుంచి రాత్రి 10:15 గంటల వరకు ఈ కార్యక్రమాలు నిర్వహించేందుకు అధికారులు, ప్రజాప్రతినిధులు సమన్వయంతో ఏర్పాట్లు చేశారు. మంగళవారం ప్రకాశం భవనంలో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో ఒంగోలు కార్పొరేషన్ స్పెషల్ ఆఫీసర్, జిల్లా కలెక్టర్ పి రాజాబాబు, ఎంపీ మాగుంట శ్రీనివాసులురెడ్డి, స్థానిక ఎమ్మెల్యే దామచర్ల జనార్దనరావు, రాష్ట్ర సాంస్కృతిక కమిషన్ చైర్మన్ పొడపాటి తేజస్విని, మున్సిపల్ కమిషనర్ వెంకటకృష్ణయ్యలు ఈ వేడుకలకు సంబంధించిన వివరాలను తెలియజేశారు.

కార్యక్రమాలు ఇలా...

ఉదయం 9 గంటలకు స్థానిక కళాకారులచే సాంస్కృతిక ప్రదర్శనలు. 10 గంటలకు మాండొలిన్ స్వరాలు (సుభాని బృందం). 10:10 గంటలకు శాస్త్రీయ నృత్య ప్రదర్శన (అక్సా ఖాన్ బృందం). 10:30 గంటలకు ఒంగోలు తొలి అడుగులు (దృశ్య, శ్రవణ ప్రదర్శన). 10:50 గంటలకు వేదిక పైకి అతిథుల స్వాగతం. 11 గంటలకు జాతీయ గేయం ఆలాపన. 11:10 గంటలకు జ్యోతి ప్రజ్వలన. 11:15 గంటలకు అతిథుల సందేశాలు. 12:15 గంటలకు పురస్కారాలు, సన్మానాలు. 12:30 గంటలకు డప్పుల ప్రత్యేక ప్రదర్శన. 12:45 గంటలకు సాంస్కృతిక ప్రదర్శనలు (సన్నీ డాన్స్ మాస్టర్ బృందం), మధ్యాహ్నం ఒంటిగంటకు వందన సమర్పణ. మధ్యాహ్నం మూడు గంటల నుంచి సాయంత్రం ఐదు గంటల వరకు మినీ స్టేడియం నుంచి ట్రంకు రోడ్డు మీదుగా అద్దంకి బస్టాండ్ వరకు ఒంగోలు గిత్తల ప్రదర్శన, ఒంగోలు గిత్తల అందాల పోటీలు. సాయంత్రం 5:30 గంటలకు స్థానిక కళాకారులచే సాంస్కృతిక ప్రదర్శనలు. 6:30 గంటలకు తప్పెటగుళ్ళు (ప్రత్యేక ప్రదర్శన). 6:45 గంటలకు స్వాగత సుమాంజలి (అయానా డాన్స్ బృందం). రాత్రి 7 గంటలకు ఒంగోలు 150 ఏళ్ల ప్రస్థానం (దృశ్య, శ్రవణ ప్రదర్శన). 7:10 గంటలకు ఒంగోలు వైభవ నృత్యం (150 మంది కళాకారిణులచే నిర్వహణ). 7:30 గంటలకు వేదిక పైకి అతిథుల ఆహ్వానం. 7:35 గంటలకు జాతీయ గేయం ఆలాపన. 7:40 గంటలకు జ్యోతి ప్రజ్వలన. 7:45 గంటలకు అతిథుల సందేశాలు. 8:30 గంటలకు పురస్కారాలు, సన్మానాలు, సావనీర్ ఆవిష్కరణ. 8:45 గంటలకు ట్రూన్ యాక్ట్ (రాయల్ డాన్స్ కంపెనీ). 9 గంటలకు సాంస్కృతిక ప్రదర్శనలు (సన్నీ డాన్స్, అక్సా ఖాన్ బృందం). 9:15 గంటలకు నీత (లైవ్ బ్యాండ్). 10:15 గంటలకు వందన సమర్పణ, జాతీయ గీతాలాపన, క్రాకర్స్ షో నిర్వహణ.

తరలిరానున్న అతిథులు

ఈ వేడుకలలో మాజీ ఉపరాష్ట్రపతి ముప్పవరపు వెంకయ్య నాయుడు, ఒడిశా గవర్నర్ కంభంపాటి హరిబాబు, అసెంబ్లీ స్పీకర్ చింతకాయల అయ్యన్నపాత్రుడు, జిల్లా ఇంచార్జ్ మంత్రి ఆనం రామ నారాయణరెడ్డి, జిల్లాకు చెందిన మంత్రులు డాక్టర్ డోలా శ్రీ బాల వీరాంజనేయ స్వామి, గొట్టిపాటి రవికుమార్, పలువురు ఇతర మంత్రులు, ఎంపీలు, ఎమ్మెల్సీలు, ఎమ్మెల్యేలు, పలు కార్పొరేషన్ల చైర్మన్లు, ఇతర ప్రముఖులు పాల్గొంటారు. ప్రతిఘట్టం అట్టహాసంగా నిర్వహించే ఈ వేడుకల్లో లక్షలాదిగా ప్రజలు పాల్గొనాలని కలెక్టర్, ఎంపీ, ఎమ్మెల్యే, తేజస్విని ఈ సందర్భంగా పిలుపునిచ్చారు. ఉదయం అల్పాహారంతో పాటు మధ్యాహ్నం, రాత్రి భోజనం ఏర్పాట్లను కూడా చేసినట్లు తెలిపారు.

వైఎస్ఆర్సీపి నాయకులు కాకుమాను రాజశేఖర్ కి నివాళి








ఇన్చార్జ్ చుండూరి రవిబాబు, మాజీ జిల్లా పరిషత్ చైర్పర్సన్ బూచేపల్లి వెంకాయమ్మలతో పాటుగా పలువురు నాయకులు జగనన్నను ఎబిఎం కళాశాల ఆవరణలో హెలికాప్టర్ వద్ద భారీగా స్వాగతం పలికారు. ఈ సందర్భంగా జగన్‌ను చూసేందుకు వైసీపీ శ్రేణులు భారీ ఎత్తున తరలివచ్చారు. వచ్చిన వైసీపీ శ్రేణులను నిరుత్సాహ పరచకుండా జగన్ అభివాదం చేస్తూ కాన్వయ్‌లో ప్రయాణించారు.

కృష్ణా జలాలను కందుకూరుకు తరలించండి





చెరువువరకు కృష్ణా నీళ్లు పారించేలా సర్వే చేయించి, నిధులు మంజూరు చేయాలని ఎమ్మెల్యే నాగేశ్వరరావు ముఖ్యమంత్రిని అభ్యర్థించారు.

రాళ్లపాడు రిజర్వాయర్ ద్వారా....

వెలిగొండ ప్రాజెక్టు నుంచి రాళ్లపాడు రిజర్వాయర్ కు పూర్తిస్థాయిలో నీరు సరఫరా చేసేందుకు చర్యలు తీసుకోవాలని ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ గారికి ఎమ్మెల్యే నాగేశ్వరరావు మెమొరాండం అందజేశారు. వెలుగొండ ప్రాజెక్టు తూర్పు కాలువ ద్వారా 129 వ కిలోమీటర్ నుంచి ప్రత్యేక కాలువ ద్వారా రాళ్లపాడుకు 1.7 టీఎంసీల నీటి విడుదల కోసం గతంలో జీవో కూడా ఇచ్చారని ఎమ్మెల్యే గుర్తు చేశారు. అది కార్యరూపం దాల్చితే సుమారు 25 వేల ఎకరాలకు సాగునీటితోపాటు వలేటివారిపాలెం, లింగసముద్రం, గుడ్లూరు మండలాలకు తాగునీరు అందుతుందని వివరించారు. భవిష్యత్తులో ఇబ్బందులు ఉండవన్నారు. ఇందుకోసం ప్రత్యేకంగా నిధులు కేటాయించాలని పవన్ కళ్యాణ్‌కి నాగేశ్వరరావు విజ్ఞప్తి చేశారు. మరోవైపు సభ వేదిక పై ముఖ్యమంత్రి కూడా ఈ విషయాన్ని ప్రస్తావిస్తూ రాళ్లపాడు రిజర్వాయర్ ద్వారా తాగునీటి సమస్య శాశ్వత పరిష్కారానికి ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని ప్రకటించారు. అంతకుముందు హెలిపాడ్ వద్ద ముఖ్యమంత్రి, ఉప ముఖ్యమంత్రులకు ఎమ్మెల్యే నాగేశ్వరరావు స్వాగతం పలికారు.

జడ్పీ బాలల పాఠశాలలో భారీ డ్రోన్ షో

కల్పించేందుకు మార్కాపురం నగరంలోని కూరగాయల మార్కెట్ సమీపంలోని జడ్పీ బాలల పాఠశాల ప్రాంగణంలో బుధవారం సాయంత్రం 6.30 గంటలకు 'భారీ డ్రోన్ షో' నిర్వహిస్తున్నట్లు జిల్లా కలెక్టర్ ఎం విజయ సునీత వెల్లడించారు. శతాబ్దాల కరువును అధిగమించి రాయలసీమ ప్రాంతం ఏ విధంగా రూపురేఖలు మార్చుకోబోతోందో ఆకాశంలో రంగురంగుల డ్రోన్ల కాంతుల ప్రదర్శన ద్వారా కళ్లకు కట్టినట్లు ప్రదర్శించనున్నట్లు తెలిపారు. ఈ సందర్భంగా ప్రాజెక్ట్ వివరాలను కలెక్టర్ వివరించారు. తక్కువ వర్షపాతం, కరువు పీడిత ప్రాంతంగా ఉన్న రాయలసీమ ముఖచిత్రాన్ని మార్చేందుకు రూ.1,00,000 కోట్ల అంచనా వ్యయంతో 'ఇంటిగ్రేటెడ్ హార్టికల్చర్ డెవలప్మెంట్ ప్లాన్' రూపకల్పన చేశారన్నారు. 2026 నుండి 2029 వరకు మొత్తం మూడు విడతల్లో, 10 జిల్లాల పరిధిలోని 201 క్లస్టర్లలో ఈ ప్రాజెక్టును పూర్తిస్థాయిలో అమలు చేయనున్నట్లు పేర్కొన్నారు. ఈ ప్రాజెక్ట్ ద్వారా సుమారు 6 లక్షల హెక్టార్లలో కొత్తగా తోటబడుల విస్తరణ జరుగుతుందని, దీనివల్ల నేరుగా 9.6 లక్షల రైతు కుటుంబాలకు లబ్ధి చేకూరడంతో పాటు 49.3 లక్షల మందికి కొత్తగా ఉపాధి అవకాశాలు లభిస్తాయని కలెక్టర్ స్పష్టం చేశారు. బుధవారం సాయంత్రం జెడ్పీ బాలల పాఠశాల వేదికగా జరిగే అద్భుత డ్రోన్ షోను ప్రజలు, యువత, రైతులు అధిక సంఖ్యలో తిలకించి, ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని జిల్లా కలెక్టర్ పిలుపునిచ్చారు.

ఒంగోలు చరిత్ర తెలియజేసేందుకే ఉత్సవాలు

150 ఉచిత వైద్య శిబిరాలను ఏర్పాటు చేశామని ఇందులో ప్రభుత్వ ప్రవేట్ హాస్పిటల్కు చెందిన సుమారు 900 మంది వైద్యులు నగర ప్రజలకు వైద్య సేవలు అందించారన్నారు. తడి చెత్త పొడి చెత్త పై ప్రజలకు అవగాహన కల్పించేందుకు మెగా సిగ్రిగేషన్ డే నిర్వహించి 80,930 గృహాల నుంచి ఒక గంటలో చెత్తను సేకరించామన్నారు. ఈ కార్యక్రమం పరిశీలించిన వరల్డ్ ల్డ్ బుక్ ఆఫ్ రికార్డ్స్ ప్రతినిధులు సర్టిఫికెట్ అందజేశారన్నారు. ఒంగోలు పురపాలక సంఘం ఏర్పడి 150 సంవత్సరాలు పూర్తయిన సందర్భంగా ఈ నెల 30 బుధవారం ఉదయం 9 గంటల నుంచి రాత్రి 10 గంటల వరకు భారీ వేడుకలు జరుగుతాయన్నారు. కార్యక్రమంలో భారత మాజీ ఉపరాష్ట్రపతి ముప్పవరపు వెంకయ్య నాయుడు, గవర్నర్ కంభంపాటి హరిబాబు, రాష్ట్ర స్పీకర్ చింతకాయల అయ్యన్నపాత్రుడు ముఖ్య అతిథులుగా పాల్గొంటారన్నారు. అదే విధంగా మధ్యాహ్నం మూడున్నర నుంచి సాయంత్రం 5 గంటల వరకు మినీ స్టేడియం నుండి అద్దంకి బస్టాండ్ వరకు 75 జతల ఒంగోలు గిత్తల అందాల పోటీలు జరుగుతాయన్నారు. ఆయా కార్యక్రమాల్లో తెలుగుదేశం పార్టీ నాయకులు అనుబంధ సంఘాలు నాయకులు, కార్యకర్తలు, పాల్గొని జయప్రదం చేయాలని ఆయన కోరారు. వేడుకలలో తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలైన పురుషులు తెల్లని షర్టు, పంచె ధరించాలని ఆయన సూచించారు. మహిళా నాయకురాలు వారికి సౌకర్యవంతమైన దుస్తుల్లో రావాలని ఆయన కోరారు. ఒంగోలు పార్లమెంట్ సభ్యులు మాగుంట శ్రీనివాసులు రెడ్డి మాట్లాడుతూ ఒంగోలు ఒంగోలు పురపాలక సంఘం 150 ఏళ్లు పూర్తి చేసుకోవడం సంతోషంగా ఉందన్నారు, ఒంగోలు ఎమ్మెల్యే దామచర్ల జనార్దన్‌రావు నేతృత్వంలో నగర రూపురేఖలు మారిపోయాయన్నారు. విశాలమైన రోడ్లు మురుగునీటి కాలువలు, పార్కుల అభివృద్ధి, అమృత్ 2.0లో ప్రతిరోజు తాగునీటి సరఫరాకు ఎమ్మెల్యే దామచర్ల చర్యలు చేపట్టారన్నారు. ఒంగోలు ఉత్సవం పేరిట నిర్వహిస్తున్న కార్యక్రమాల్లో టిడిపి శ్రేణులు పాల్గొని జయప్రదం చేయవలసిందిగా ఆయన విజ్ఞప్తి చేశారు. సమావేశంలో ఒంగోలు ఏఎంసీ చైర్మన్ రాచగర్ల వెంకట్రావు, సూపర్ బజార్ చైర్మన్ పల్లపోతు వెంకటేశ్వర్లు, టిడిపి సీనియర్ నాయకులు వైవి సుబ్బారావు, యక్కల తులసిరావు, టీవీ శ్రీరామ్ మూర్తి, సింగరాజు రాంబాబు, కామేపల్లి శ్రీనివాసరావు, ఎద్దు శశికాంత్ భూషణ్, తాతా ప్రసాద్, ఒంగోలు టిడిపి నగర అధ్యక్ష, కార్యదర్శులు, ప్రధాన కార్యదర్శులు బండారు మదన్, బొడ్డపాటి వెంకట్, నాదెండ్ల వెంకటరత్నం, గుమ్మళ్ళ సుబ్బారావు, మాజీ మేయర్ గంగాడ సుజాత, మాజీ డిప్యూటీ మేయర్ వేమూరు సూర్యనారాయణ, తదితరులు పాల్గొన్నారు.





విద్యా కమిటీల్లో టీడీపీ మద్దతుదారుల హవా
237 పాఠశాలలో గాను 231 మంది విజయం

మండలంలో 33కు 32, కారంచేడు మండలంలో 31కు 28, చిన్నగంజాం మండలంలో 37కు 37, ఇంకొల్లు మండలంలో 37కు 36, మార్టూరు మండలంలో 54కు 54 మంది టీడీపీ మద్దతుదారులు విజయం సాధించారు. నూతనంగా ఎన్నికైన చైర్మన్లు, వైస్ చైర్మన్లు, కమిటీ సభ్యులను ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావు అభినందించారు. పాఠశాలల్లో విద్యా ప్రమాణాల మెరుగుదలతోపాటు మౌలిక వసతుల కల్పనకు కృషి చేయాలని సూచించారు. విద్యార్థులకు మెరుగైన విద్యా వాతావరణం కల్పించేందుకు ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు, కమిటీ సభ్యులు సమన్వయంతో పనిచేయాలని కోరారు.







150 సంవత్సరాల వేడుక ఏర్పాట్లు పరిశీలన







పంటల పై వ్యవసాయ అధికారుల క్షేత్రస్థాయి పరిశీలన



(షణ్ముఖ వెలుగు, మాచర్ల టౌన్, సెప్టంబర్ 29)
ఏరువాక కేంద్రం పల్నాడు జిల్లా ప్రధాన శాస్త్రవేత్త, కోఆర్డినేటర్ డాక్టర్ ఎం నగేష్, విస్తరణ ప్రధాన శాస్త్రవేత్త డాక్టర్ పివి సత్య గోపాల్ స్థానిక మండల వ్యవసాయాధికారి పాపకుమారితో కలిసి నిర్వహించిన క్షేత్ర సందర్శనలో భాగంగా మండలంలోని పరిసర గ్రామాలలో సాగవుతున్నటు వంటి వివిధపంటలను పరిశీలించి రైతులకు తగు సూచనలు సలహాలు అందజేశారు. ప్రస్తుతం దాదాపుగా చివరి దశలో ఉన్నటువంటి ప్రత్తి పంటను చివరి తీత పూర్తయిన వెంటనే తరువాత కంది పంటను అక్టోబరు చివరిలోగా వేసుకున్నట్లయితే ఆశాజనకంగా ఉంటుందన్నారు. రెండు మూడు నీటి తడులు ఇచ్చినటువంటి పరిస్థితుల్లో తప్పనిసరిగా కంది నుంచి మంచి దిగుబడులు తీసుకోవచ్చని సూచించారు అందులో భాగంగా కంది రకాలైనటువంటి ఎల్ఆర్జి 52 ఎల్ఆర్జి 105 అలాగే ఎల్ఆర్జి 133-33 రకాలు అనువైనవిగా సూచించారు. వ్యవసాయ శాఖ ద్వారా 80 శాతం సబ్సిడీతో దొరికేటటు వంటి ఈ రకాలను రైతులు తీసుకుని వేసుకున్నట్లయితే మంచి ఆదాయం సాధించవచ్చు అని తెలియజేశారు. తేలిక నేలల్లోనైతే వరుసకు వరసకు మధ్య మూడు అడుగులు లేదా బరువు నేలల్లో వరుసకు మధ్య నాలుగడుగులు ఉండే విధంగా విత్తుకోవాలని సూచించారు. అలాగే భూసార పరిరక్షణలో భాగంగా వామ్ అనేటటువంటి జీవన ఎరువు పొడి మందును ఎకరానికి ఐదు కేజీల చొప్పున వివిధ ద్రవరూప ఎరువులతో కలిపి చివరి దుక్కిలో వేసుకున్నట్లయితే భూమిలోనున్నటువంటి సూక్ష్మజీవుల సాంద్రత పెరిగి భూసారం పెంపొందుతుం దన్నారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ విస్తరణాధికారి మార్కండేయులు, రైతులు పాల్గొన్నారు.

కేజీబీవీ పాఠశాల నూతన ఎస్ఎంసి చైర్మన్ గా మంద మరియదాసు వైస్ చైర్మన్ గా కుక్కమూడి ప్రమీల





(షణ్ముఖ వెలుగు, మాచర్ల టౌన్, సెప్టంబర్ 29)
దుర్గి మండల పరిధిలోని దుర్గి గ్రామంలో (కేజీబీవీ) కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయం నందు మంగళవారం పాఠశాల మేనేజ్మెంట్ కమిటీ (ఎస్ఎంసి)చైర్మన్, వైస్ చైర్మన్, పాలకవర్గ ఎన్నిక ఘనంగా నిర్వహించారు. ఈ ఎన్నికల ప్రక్రియ పాఠశాల ప్రిన్సిపల్, ఈ కమిటీ కన్వీనర్ ఆశాజ్యోతి పర్యవేక్షణలో ప్రశాంతంగా జరిగింది. ఈ ఎన్నికల్లో పాఠశాల నూతన ఎస్ఎంసి కమిటీ చైర్మన్గా ఆత్మకూరు గ్రామానికి చెందిన మంద మరియదాసు, వైస్ చైర్మన్ గా ముటుకూరు గ్రామానికి చెందిన కుక్కమూడి ప్రమీల కమిటీ సభ్యుల మద్దతుతో ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా పాఠశాల నూతనంగా ఎన్నికైన చైర్మన్ మంద మరియదాసు వైస్ చైర్మన్ కుక్కమూడి ప్రమీల మాట్లాడుతూ పాఠశాల అభివృద్ధికి, విద్యార్థులకు మెరుగైన వసతులు కల్పించడానికి తమ వంతు కృషి చేస్తామని చెప్పారు. ఉపాధ్యాయులు, తల్లిదండ్రుల సమన్వయంతో పాఠశాలను జిల్లాలోని ఉత్తమంగా తీర్చిదిద్దుతామని హామీ ఇచ్చారు.ఈ పదవులు మాకు రావడానికి సహకరించిన వారందరికీ కృతజ్ఞతలు తెలిపారు.అంతకుముందు నూతనంగా ఎన్నికైన ఎస్ఎంసి కమిటీ చైర్మన్ వైస్ చైర్మన్, సభ్యులతో ఉపాధ్యాయురాలు పద్మ టీచర్ ప్రమాణ స్వీకారం చేయించారు. వారందరితో సంతకాలు తీసుకున్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా దుర్గి ఎంఈఓ 1 పి రమేష్ బాబు, ఎంఈఓ 2 బెంజిమెన్ హాజరై ఎస్ఎంసి కమిటీ ప్రాముఖ్యతను గురించి విధివిధానాలు గురించి విద్యార్థుల తల్లిదండ్రులకు తెలియపరిచారు. నూతన కమిటీ ఎన్నికను పర్యవేక్షించారు. ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజా ప్రతినిధులు, విద్యార్థుల తల్లిదండ్రులు పెద్ద సంఖ్యలో పాల్గొని నూతనంగా ఎన్నికైన చైర్మన్, వైస్ చైర్మన్ సభ్యులను శాలవాలతో ఘనంగా సత్కరించి వారికి శుభాకాంక్షలు తెలియజేశారు. అలాగే ఎంఈఓ లను శాలవాలతో ఘనంగా సత్కరించారు. కార్యక్రమంలో ఆత్మకూరు మాజీ సర్పంచ్ పేరువాళ ఏసోబు, మాచర్ల మదర్, టిడిపి నాయకులు బృంగ లింగయ్య, వేణు మాచర్ల నియోజకవర్గం ఎస్సీ సెల్ అధ్యక్షులు కందుల విజయ్ బాబు, పల్నాడు జిల్లా ఎస్సీ ఎస్టీ విజిలెన్స్ అండ్ మానిటరింగ్ కమిటీ మెంబర్ డాక్టర్ కుకుమూడి ప్రసాద్, ఉపాధ్యాయ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

వలేటివారిపాలెంలో సీసీ రోడ్డుకు శంకుస్థాపన
హాజరైన మాజీమంత్రి దేవినేని ఉమా, ఎమ్మెల్యే ఇంటూరి

(షణ్ముఖ వెలుగు, కందుకూరు, సెప్టంబర్ 29)
పల్లె పండుగ 3.0 కార్యక్రమంలో భాగంగా, వలేటివారిపాలెం గ్రామంలో నిర్మించనున్న సిసి రోడ్డు పనులకు టిడిపి సీనియర్ నాయకులు, మాజీమంత్రి దేవినేని ఉమామహేశ్వరరావు, ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు మంగళవారం శంకుస్థాపన చేశారు. గ్రామంలో మెయిన్ రోడ్డు నుంచి సచివాలయం వరకు రూ.20 లక్షలతో ఈ రోడ్డును నిర్మించబోతున్నారు. ఎమ్మెల్యే నాగేశ్వరరావు మాట్లాడుతూ పల్లె పండుగ 3.0 కార్యక్రమం ద్వారా కందుకూరు నియోజకవర్గంలో 131 పనులకు రూ.26.58 కోట్లు మంజూరయ్యాయని చెప్పారు. కందుకూరు మండలంలో 22 పనులకు 6.46 కోట్లు, వలేటివారిపాలెం మండలంలో 32 పనులకు 5.05 కోట్లు, లింగసముద్రం మండలంలో 36 పనులకు 7.69 కోట్లు, గుడ్లూరు మండలంలో 25 పనులకు 4.52 కోట్లు, ఉలవపాడు మండలంలో 16 పనులకు 2.85 కోట్లు మంజూరైనట్లు ఎమ్మెల్యే నాగేశ్వరరావు వెల్లడించారు. ఈ కార్యక్రమంలో మండల టిడిపి అధ్యక్షులు మాదాల లక్ష్మీనరసింహం, గ్రామ పార్టీ అధ్యక్షుడు కాకుమాని ఆంజనేయులు, పార్టీ నాయకులు కాకుమాని హర్ష, వలేటి నరసింహం, గుత్తా మహేశ్వరరావు, తిరుపతయ్య, మధు, కొండయ్య, అంజయ్య, తిరుపతిస్వామి, బూదాల మనోజ్, మాజీ సర్పంచ్ సాదు శ్రీలత, బత్తుల సుబ్బారావు, నెల్లూరు పార్లమెంట్ ఉపాధ్యక్షులు ఉన్నం వీరాస్వామి, ఒంగోలు డైరీ మాజీ చైర్మన్ చల్లా శ్రీనివాసరావు, తదితరులు పాల్గొన్నారు.









విలేకరి బానుచందర్ భౌతిక కాయానికి నివాళులర్పించిన మాజీ ఎమ్మెల్యేలు అన్నా ఉడుముల

(షణ్ముఖ వెలుగు, పొదిలి, సెప్టంబర్ 29)
పట్టణంలో రిపోర్టర్ పింగళి భానుచందర్ అనారోగ్యానికి గురై మృతి చెందారు. బానుచందర్ పార్థివదేహాన్ని గిద్దలూరు, కంభం మాజీ ఎమ్మెల్యేలు అన్నా వెంకట రాంబాబు, ఉడుముల శ్రీనివాసులరెడ్డిలు మంగళవారం సందర్శించి పూలమాల వేసి నివాళులర్పించారు. కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతిని తెలిపారు. వీరితో పాటు కొనకనమెట్ల మండల కన్వీనర్ మోరా శంకర్ రెడ్డి, రెడ్డి జెఏసి రాష్ట్ర సహాయ కార్యదర్శి ఎర్రం వెంకట్‌రెడ్డి, సిసికెఆర్ శ్రీనివాస్‌రెడ్డి, వైకాపా నాయకులు కె వెంకట్రావు, ముల్లా జిందా బాషా, నూర్జహాన్ బేగం, గొలమారి చెన్నారెడ్డి, జర్నలిస్టు మిత్రులు, తదితరులు పాల్గొన్నారు.





గుండెజబ్బుల ముప్పు నుంచి బయటపడేందుకు జీవనశైలిలో మార్పులు అవసరం
ఒంగోలు ప్రభుత్వ వైద్య కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ శ్రీవాణి



(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, సెప్టంబర్ 29)
మంచి జీవనశైలి, ఆరోగ్యకరమైన ఆహారపు అలవాట్లను పాటించడం ద్వారా గుండెజబ్బుల ముప్పును గణనీయంగా తగ్గించుకోవచ్చని ఒంగోలు ప్రభుత్వ వైద్య కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ శ్రీవాణి తెలిపారు. ప్రపంచ హృదయ దినోత్సవం సందర్భంగా ప్రభుత్వ సర్వజన ఆసుపత్రి (జీజీహెచ్), ఒంగోలులో నిర్వహించిన అవగాహన ర్యాలీని జీజీహెచ్ సూపరింటెండెంట్ డాక్టర్ ఎస్. మాణిక్యరావుతో కలిసి డాక్టర్ శ్రీవాణి ప్రారంభించారు. ఈ ర్యాలీలో వైద్య విద్యార్థులు, విద్యార్థులు, వైద్యులు, నర్సింగ్ సిబ్బంది, ఇతర సిబ్బంది పెద్ద సంఖ్యలో పాల్గొని ప్రజలకు గుండె ఆరోగ్యం పై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా డాక్టర్ శ్రీవాణి మాట్లాడుతూ అవసరమైనప్పుడు వైద్యులను సంప్రదించి, వైద్యుల సూచనల మేరకు తగిన పరీక్షలు చేయించుకోవడం ద్వారా గుండెజబ్బులను ముందుగానే గుర్తించి, సరైన చికిత్స పొందవచ్చన్నారు. జీవనశైలిలో మార్పులు చేసుకోవడంతో పాటు సమతుల్యమైన ఆహారం తీసుకోవడం, క్రమం తప్పకుండా వ్యాయామం చేయడం, ఆరోగ్యంపై శ్రద్ధ వహించడం ప్రతి ఒక్కరి దైనందిన జీవితంలో భాగం కావాలని సూచించారు. ఒంగోలులో అత్యాధునిక క్యాథ్‌ల్యాబ్ సౌకర్యం అందుబాటులో ఉందని, ప్రజలు ఈ వైద్య సదుపాయాలను సద్వినియోగం చేసుకోవాలని కోరారు. జీజీహెచ్ సూపరింటెండెంట్ డాక్టర్ ఎస్. మాణిక్యరావు మాట్లాడుతూ గుండెజబ్బులకు సంబంధించి అత్యాధునిక క్యాథ్‌ల్యాబ్ సేవలు, యాంజియోగ్రామ్ వంటి పరీక్షలు జీజీహెచ్‌లో ఉచితంగా అందుబాటులో ఉన్నాయని తెలిపారు. ప్రజలు ప్రభుత్వ ఆసుపత్రిలో అందుబాటులో ఉన్న ఆధునిక వైద్య సదుపాయాలను వినియోగించుకుని, గుండె సంబంధిత సమస్యలను నిర్లక్ష్యం చేయకుండా అవసరమైన సమయంలో వైద్యులను సంప్రదించాలని సూచించారు. గుండె ఆరోగ్యంపై ప్రజల్లో అవగాహన పెంపొందించేందుకు ఇటువంటి కార్యక్రమాలను నిరంతరం నిర్వహిస్తామని వైద్యాధికారులు తెలిపారు. ఈ కార్యక్రమంలో కార్డియాలజీ విభాగం వైద్యులు డాక్టర్ వెంకటేశ్వరరావు, డాక్టర్ మహేష్, డిప్యూటీ సూపరింటెండెంట్ డాక్టర్ కిరణ్‌కుమార్, వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ మస్తాన్ భాష , నర్సింగ్ సూపరింటెండెంట్ ధన లక్ష్మీ, ఏఆర్ఎంపోలు, వైద్యులు, నర్సింగ్ సిబ్బంది, ఇతర ఆసుపత్రి సిబ్బంది, పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

యాదవ నాయకుడు, మాజీ కౌన్సిలర్ దాసరి మాల్యాద్రి వారి కుటుంబ సభ్యుల పై అక్రమ ఎస్సీ, ఎస్టీ కేసులు ఎత్తివేయాలి

(షణ్ముఖ వెలుగు, , సెప్టంబర్ 29)
కందుకూరు యాదవ నాయకుడు మాజీ కౌన్సిలర్ దాసరి మాల్యాద్రి వారి కుటుంబ సభ్యుల పై అక్రమ ఎస్సీ, ఎస్టీ కేసులు పెట్టించిన కందుకూరు ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు చర్యలకు ముఖ్యమంత్రి నారాచంద్రబాబు నాయుడు బాధ్యత వహించాలి
కందుకూరు పట్టణ సమీప గ్రామాలను మున్సిపాలిటీలో విలీనం చేయట వ్యవహారంలో హైకోర్టులో కేసు ఉపసంహరించుకోవాలని ఒత్తిడి తెచ్చి? వారి ఒత్తిడికి లొంగని మాజీ కౌన్సిలర్ దాసరి మాలాద్రి పై ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు అక్రమ ఎస్సీ, ఎస్టీ కేసులు పెట్టించటం హాస్యాస్పదంగా ఉందని మిరియం శ్రీనివాసులు ఆవేదన వ్యక్తం చేశారు. కేసులను ఉపసంహరించుకోవాలని బెదిరింపులు చేయడం ప్రజాస్వామ్యానికి విరుద్ధం యాదవులకు న్యాయం చేయాలి. కందుకూరు యాదవ నాయకుడు దాసరి మాల్యాద్రి, ఆయన కుమారుడిపై నమోదైన ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసుల వ్యవహారం పై సమగ్ర విచారణ జరిపి, ఆరోపణలు నిరాధారమైనవిగా తేలితే కేసులను వెంటనే ఎత్తివేయాలని 139 బీసీ కులాల జేఏసీ రాష్ట్ర కన్వీనర్ మిరియం శ్రీనివాసులు, యాదవ జేఏసీ ప్రకాశం జిల్లా అధ్యక్షుడు చిరుమామిళ్ల గోపికృష్ణ యాదవ్, బీసీ సంక్షేమ సంఘం ప్రకాశం జిల్లా అధ్యక్షుడు బంకా చిరంజీవి డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా మిరియం శ్రీనివాసులు మాట్లాడుతూ, సుమారు 13 సంవత్సరాలుగా కందుకూరు మున్సిపాలిటీలో సమీప గ్రామాలకు విలీనయం సంబంధించిన వ్యవహారం హైకోర్టులో కొనసాగుతోందని తెలిపారు. ఈ కేసును ఉపసంహరించుకోవాలని స్థానిక ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు దాసరి మాల్యాద్రి పై తీవ్ర ఒత్తిడి తీసుకొచ్చారని ఆరోపించారు. అయితే, ఎట్టి పరిస్థితుల్లోనూ న్యాయపోరాటాన్ని విరమించుకునేది లేదని మాల్యాద్రి స్పష్టం చేయడంతో, పోలీసు అధికారుల ద్వారా కేసులు నమోదు చేయిస్తామని, బెదిరింపులకు పాల్పడినట్లు తమకు తెలిసిందని శ్రీనివాసులు పేర్కొన్నారు. ఈ ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసు కూడా ఆ ఒత్తిళ్లలో భాగమేనా అనే అనుమానాలు వ్యక్తమవుతున్నాయని ఆయన అన్నారు. చట్టపరమైన సమస్యలకు న్యాయస్థానాల్లోనే పరిష్కారం వెతకాల్సింది పోయి, అక్రమ కేసుల ద్వారా



ప్రత్యర్థులను భయభ్రాంతులకు గురిచేయడం ఏమిటని ఆయన ప్రశ్నించారు. ఈ ఆరోపణలపై సమగ్ర విచారణ జరిపి వాస్తవాలను వెలుగులోకి తీసుకురావాలని సంబంధిత అధికారులను కోరారు. ఒకవైపు తెలుగుదేశం పార్టీకి యాదవులు వెన్నుముక అని చెబుతూ, మరోవైపు యాదవ సామాజిక వర్గానికి చెందిన నాయకుల పై కేసులు నమోదవుతున్నాయని ఆరోపణలు రావడం బాధాకరమని మిరియం శ్రీనివాసులు అన్నారు. యాదవుల పట్ల నిజమైన గౌరవం ఉంటే వారి సమస్యలను పరిష్కరించాలని, వారిని రాజకీయ ఒత్తిళ్లకు గురిచేయకూడదని హితవు పలికారు. దేవిధంగా, ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావుకు ఉన్న రాజకీయ అండదండల కారణంగా కందుకూరు పట్టణంలో యాదవ సామాజిక వర్గానికి చెందిన విలువైన స్థలాల ఆక్రమణలు జరుగుతున్నాయని ఆరోపణలు ఉన్నాయని శ్రీనివాసులు తెలిపారు. ఈ ఆరోపణలపై సంబంధిత అధికారులు సమగ్ర విచారణ జరిపి, ఆక్రమణలు జరిగినట్లు తేలితే చట్టప్రకారం చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. చిరుమామిళ్ల గోపికృష్ణ యాదవ్ మాట్లాడుతూ యాదవ సామాజిక వర్గానికి చెందిన నాయకులు, ప్రజల పై ఎలాంటి అన్యాయం జరిగినా యాదవ జేఏసీ చట్టబద్ధమైన మార్గాల్లో పోరాటం చేస్తుందని అన్నారు. దాసరి మాల్యాద్రి, ఆయన కుమారుడిపై నమోదైన కేసుల వెనుక ఉన్న వాస్తవాలను వెలికితీయాలని, విచారణ నిష్పక్షపాతంగా జరగాలని కోరారు. రాజకీయ పలుకుబడితో ఎవరినీ ఇబ్బందులకు గురిచేయకూడదని, యాదవుల ఆత్మగౌరవాన్ని కాపాడాలని డిమాండ్ చేశారు. బంకా చిరంజీవి మాట్లాడుతూ బీసీ వర్గాలకు చెందిన ప్రజలకు న్యాయం జరగాల్సిన బాధ్యత ప్రభుత్వానికి, అధికారులకు ఉందన్నారు. కందుకూరు మున్సిపాలిటీ వ్యవహారంలో న్యాయస్థానంలో కొనసాగుతున్న కేసును న్యాయపరంగానే పరిష్కరించుకోవాలని, వ్యక్తిగత ఒత్తిళ్లు లేదా బెదిరింపులకు తావుండకూడదని ఇటీవల ప్రకాశం జిల్లా శాసనమండలి సభ్యులు ఆంధ్రప్రదేశ్ శాసనమండలి డిప్యూటీ స్పీకర్ అయినటువంటి ఎమ్మెల్యే సామాజిక వర్గానికి సంబంధించినటువంటి తుమాటి మాధవరావు గారు కూడా పత్రికాముఖంగా దాసరి మాలాద్రిచే ఆ కేసును హైకోర్టులో దాఖలు చేయించినది నేనేనని సమీప రెండు గ్రామాలను తొలగిస్తే కేసు ఉపసంహరించుకోవడానికి ఎటువంటి అభ్యంతరం లేదని ప్రకటించారని మీకు రాజకీయంగా ఏమైనా ఉంటే అతనితో ఎదుర్కోవాలని మద్యలో బీసీ లను ఇబ్బంది పెట్టడం సమంజసం కాదు అని అన్నారు. ఇది రాజకీయ అంశంగా కాకుండా వ్యక్తిగతంగా బలహీన వర్గాల పై దాడిగా కందుకూరు ప్రజలు గమనిస్తున్నారని రానున్న స్థానిక సంస్థల ఎలక్షన్స్‌లో బీసీలు, ఎస్సీ, ఎస్టీ, మైనార్టీలను ఐక్యపరిచి తమ సత్తా చాటుతారన్నారు. ఉమ్మడి ప్రకాశం జిల్లాలో గతంలో పర్చూరు నియోజకవర్గం నాగండ్ల ఘటన, సంతనూతలపాడు నియోజకవర్గం ఈదుముడి ఘటన, నేడు కందుకూరులోని దాసరి మాల్యాద్రి పై అక్రమ కేసులు, లింగసముద్రం మండలం అన్నేబోయినపల్లిలో యదవలు గంగమ్మ జాతర జరుపుకోకుండా ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు అడ్డుపడటం వంటి చర్యల వలన కూటమికి ఓటమి తప్పదని ప్రభుత్వానికి హెచ్చరించారు. దాసరి మాల్యాద్రి కుటుంబానికి న్యాయం జరిగేలా అధికారులు చర్యలు తీసుకోవాలని కోరారు. కందుకూరు యాదవ నాయకుడు దాసరి మాల్యాద్రి కుటుంబానికి న్యాయం జరిగే వరకు ప్రజాస్వామ్యబద్ధంగా తమ పోరాటాన్ని కొనసాగిస్తామని నాయకులు స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా యాదవ నాయకులు చల్లా హరి, యాదవ జేఏసీ ప్రధాన కార్యదర్శి దూళ్ల అప్పారావు, కంభంపాటి రాజబాబు, మురళీకృష్ణ, సతీష్, ఓంకార్, వినయ్, తదితరులు పాల్గొన్నారు.

షణ్ముఖ వెలుగు
ePaper
www.shanmukhavelugu.com

ఆకాంక్ష జిల్లాల్లో కడపకు జాతీయ స్థాయి గుర్తింపు



ఎస్సీ లీజుదారులకు భూ హక్కుల కల్పన
జిల్లా ఇన్‌చార్జి మంత్రి ఎస్ సవిత అధ్యక్షతన ం
సమీక్షా కమిటీ, అసైన్‌మెంట్ కమిటీ సమావేశాలు
అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాల అమలుకు మరింత వేగం
వర్షాభావ పరిస్థితుల పై ప్రత్యేక దృష్టి
రైతులు, తాగునీరు, పశువుల రక్షణకు చర్యలు
జెడ్‌హెచ్‌డిసి భూముల క్రమబద్ధీకరణకు ఆమోదం
మైదుకూరు నియోజకవర్గంలో 150 మందికి 150 ఎకరాల పై హక్కులు
త్వరలోనే రాజముద్రతో పట్టాదారు పాస్‌బుక్కుల పంపిణీ

(షణ్ముఖ వెలుగు స్టాఫ్ రిపోర్టర్, కడప, సెప్టంబర్ 29)

ఆకాంక్ష జిల్లాల కార్యక్రమంలో వైఎస్ఆర్ కడప జిల్లా వరుసగా మూడు త్రైమాసికాల్లో జాతీయ స్థాయిలో ప్రథమ స్థానంలో నిలవడం జిల్లా యంత్రాంగం సమష్టి కృషికి నిదర్శనమని రాష్ట్ర బీసీ సంక్షేమ, చేనేత జౌళి శాఖల మంత్రి, జిల్లా ఇన్‌చార్జి మంత్రి ఎస్ సవిత అభినందించారు. మంగళవారం కడప కలెక్టరేట్‌లోని పీజీఆర్ఎస్ హాలులో జిల్లా కలెక్టర్ డాక్టర్ శ్రీధర్ చెరుకూరి ఆధ్వర్యంలో మంత్రి ఎస్ సవిత అధ్యక్షతన జిల్లా సమీక్షా కమిటీ సమావేశం, జిల్లా స్థాయి అసైన్‌మెంట్ సమీక్షా కమిటీ సమావేశాలు నిర్వహించారు. ఈ సమావేశాల్లో రాష్ట్ర ప్రభుత్వ విప్‌లు ఆర్ మాధవిరెడ్డి, సి ఆదినారాయణరెడ్డి, ఎమ్మెల్సీ బి రాంగోపాల్‌రెడ్డి, మైదుకూరు ఎమ్మెల్యే పుట్టా సుధాకర్ యాదవ్, ప్రొద్దుటూరు ఎమ్మెల్యే ఎన్ వరదరాజులరెడ్డి, డీసీఎంఎస్ చైర్మన్ జయప్రకాష్, పలు కార్పొరేషన్ల చైర్మన్లు, జేసీ డాక్టర్ నిధీమీనా, రాజంపేట సబ్ కలెక్టర్ హేచ్ఎస్ భావన, డీఎఫ్ఓ గరుడ్ సంకేత్ సునీల్, డీఆర్వో మల్లికార్జునుడు మరియు జిల్లా అధికారులు పాల్గొన్నారు.

జిల్లా అభివృద్ధి, వర్షాభావ పరిస్థితుల పై సమీక్ష

జిల్లాలో జరుగుతున్న ప్రగతి పై కలెక్టర్ పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా వివరించగా, మంత్రి సంతృప్తి వ్యక్తం చేశారు. మార్చి 2026లో 80.06 కాంపోజిట్ స్కోర్ సాధించి కడప జిల్లా దేశంలోనే అగ్రస్థానంలో నిలిచిందని తెలిపారు. పాఠశాల విద్యార్థులకు నాణ్యమైన ఆహారాన్ని అందించే 36 స్మార్ట్ కిచెన్ల ద్వారా నిత్యం 73,698 మందికి భోజనం అందిస్తున్నామని వివరించారు. జిల్లాలో వర్షాభావ పరిస్థితులపై కలెక్టర్ మాట్లాడుతూ 45.1 శాతం వర్షపాతం లోటు నమోదైనందున 40 మండలాలకు గాను 37 మండలాల్లో కరువు పరిస్థితులు ఉన్నాయని, నందలూరు, వొంటిమిట్ట, సిద్దవటంతో కలిపి మొత్తం 40 మండలాలను ఖరీఫ్-2026 కరువు ప్రభావిత మండలాలుగా ప్రకటించేందుకు ప్రతిపాదనలు పంపామని తెలిపారు. రైతులకు ప్రత్యామ్నాయంగా 35% రాయితీతో శనగ విత్తనాల పంపిణీ, తాగునీటి సరఫరా, పశుగ్రాస కేంద్రాల ఏర్పాటుకు చర్యలు తీసుకుంటున్నట్లు చెప్పారు. అలాగే రహదారులు, ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు, స్టార్టప్ కడప, గ్లోబల్ హార్టికల్చర్ హబ్ ప్రారంభ ఏర్పాట్లపై అధికారులతో మంత్రి సమీక్షించారు.





ఎస్సీ లీజుదారులకు జెడ్‌హెచ్‌డీసీ భూ హక్కులు

ఎతరతరాలుగా భూములను సాగు చేసుకుంటూ హక్కులు లేక ఇబ్బందులు పడుతున్న అర్హులైన ఎస్సీ లీజుదారులు, వారి చట్టబద్ధ వారసులకు డీకేటీ పట్టాలు, పట్టాదారు పాస్‌బుక్కులు అందించేందుకు కమిటీ నిర్ణయించింది. 150 మందికి భూ హక్కులు: మైదుకూరు నియోజకవర్గంలోని ఖాజీపేట మండలం చెముళ్లపల్లి, దుంపలగట్టు గ్రామాల్లో 150 మంది అర్హులైన లబ్ధిదారులకు 150 ఎకరాల భూమిని అసైన్‌మెంట్ కమిటీ ద్వారా ఆమోదించారు. జిల్లాలో మొత్తం 304.274 ఎకరాల ్ణజ భూములకు సంబంధించి 265 మంది లబ్ధిదారుల వివరాలను పరిశీలించారు. వల్లూరు మండలం లేబాకలో 48 మంది, పొరుమామిళ్ల మండలం ఎల్లోపల్లిలో 67 మందిని అర్హులుగా గుర్తించారు. మైదుకూరు మండలం నంద్యాలంపేటలోని 47.42 ఎకరాల భూముల విషయం కోర్టు పరిధిలో ఉన్నందున న్యాయస్థాన ఉత్తర్వుల ప్రకారం చర్యలు తీసుకోనున్నారు. అర్హులైన వారికి గ్రామాల వద్దకే వెళ్లి రికార్డులను వెబ్‌ల్యాండ్‌లో నవీకరించి, రాజముద్రతో గౌరవంగా పట్టాదారు పాస్‌బుక్కులు అందజేస్తామని మంత్రి ఎస్ సవిత, కలెక్టర్ శ్రీధర్ చెరుకూరి తెలిపారు. ఎన్నో ఏళ్లుగా హక్కులు లేక భయంతో బతుకుతున్న ఎస్సీ పేదలకు భూ హక్కులు కల్పించడం పై మైదుకూరు ఎమ్మెల్యే పుట్టా సుధాకర్ యాదవ్ హర్షం వ్యక్తం చేస్తూ మంత్రికి, జిల్లా యంత్రాంగానికి ధన్యవాదాలు తెలిపారు.

చెన్నారెడ్డి హత్యలో పాత్రదారుల అరెస్ట్ తప్పదు ఎమ్మెల్యే జూలకంటి

నాడు ఏకగ్రీవాల పేరుతో లక్షలు దన్నుకున్నారు
నేడు ప్రజాస్వామ్యం అంటూ శ్రీరంగనీతులు



(షణ్ముఖ వెలుగు, మాచర్ల టౌన్, సెప్టంబర్ 29)

వైసీపీ నాయకుడు నవులూరి చెన్నారెడ్డి గొంతు కోసి కిరాతంగా హత్య చేసిన కేసులో కీలక పాత్ర పోషించిన ప్రముఖల అరెస్ట్ లు తప్పదు అని మాచర్ల ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మానందరెడ్డి చెప్పారు. మంగళవారం మండల పర్యటనలో భాగంగా ఆయన విలేకర్లతో మాట్లాడారు. దారుణంగా హత్య చేసి, ఆ కేసులో నాపై నెట్టాలని జగన్ రెడ్డి, మాచర్ల మాజీ రామకృష్ణారెడ్డి చేసిన కుట్రలు హతుడి తండ్రి భాస్కర్ రెడ్డి తీవ్రంగా వ్యతిరేకించారని చెప్పుకొచ్చారు. త్వరలో హత్యకు తెరమాటుండి డ్రామాలు ఆడిన వారందరూ జైల్లో డిజిటల్ బుక్ లో పేర్లు రాసుకుంటారని అపహస్యం చేశారు. రానున్న స్థానిక ఎన్నికల్లో ఏకగ్రీవాలు గురించి వైసీపీ ప్రస్తావించడం దెయ్యాలు వేదాలు వల్లించినట్లు ఉంటుందని ఎద్దేవా చేశారు. పత్రికలో ప్రకటనలు ఇచ్చి మరి ఆనాడు వైసీపీ ప్రభుత్వం ఏకగ్రీవాలను ప్రోత్సహించిందని, లక్షల్లో పదవులు అమ్ముకుని కోట్లు గడించారని దుయ్యబట్టారు. నామినేషన్ వేయకుండా టీడీపీ నేతలను అడ్డుకుని, వారిపై దాడులు చేసి, కేసు పెట్టి సాగించిన దౌర్జన్యకాండను మరవను అని, ఆ ఘాతుకానికి పాల్పడిన ఏ ఒక్కరినీ వదిలిపెట్టే ప్రసక్తే లేదని తేల్చి చెప్పారు. ఈ సమావేశంలో టీడీపీ మండల అధ్యక్షులు చపారపు అబ్బిరెడ్డి, పార్టీ నాయకులు సుమంత్ రెడ్డి, మల్లయ్య యాదవ్, హనిమిరెడ్డి, రామకృష్ణ, సర్వారెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

పల్లె పండుగ 3.0 ప్రారంభోత్సవ సభకు మండలం నుంచి వెళ్లిన టిడిపి నాయకులు







(షణ్ముఖ వెలుగు, పొన్నలూరు, సెప్టంబర్ 29)

నెల్లూరు జిల్లా ఉదయగిరి నియోజకవర్గం రామాపురంలో పల్లె పండగ 3.0 ప్రారంభోత్సవ సభకు సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి డాక్టర్ డోల శ్రీ బాల వీరాంజనేయ స్వామి, మారిటైంబోర్డ్ చైర్మన్ దామచర్ల సత్య ఆదేశాల మేరకు మండల టిడిపి అధ్యక్షుడు అనుమోలు సాంబశివరావు ఆధ్వర్యంలో మంగళవారం వేలాది మంది టిడిపి నాయకులు గ్రామాల నుంచి బస్సుల్లో కారులో రామాపురం వెళ్లారు. ఈ కార్యక్రమంలో మండల టిడిపి నాయకులు కొండ్రగుంట శ్రీనివాసరావు, మండవ ప్రసాద్, పిల్లి వెంకటనారాయణ రెడ్డి, తెలుగు యువత అధ్యక్షుడు బోయపాటి రమణారెడ్డి, ఉన్నం కొండలరావు, పల్లపోతు రమేష్ బాబు, తానికొండ మహేంద్ర, దాసరి కృష్ణారావు, అనుమోలు సుధాకర్ బాబు, ఎర్ర నరేంద్ర, చల్లా శ్రీనివాసరావు, హలో శ్రీనివాసులు, టిడిపి నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, తదితరులు పాల్గొన్నారు.

పల్లె పండుగ 3.0లో కొండపి నియోజకవర్గంలో రూ.24.2 కోట్లతో 13 కనెక్టివిటీ రోడ్ల నిర్మాణం

టంగుటూరు మండలం శివపురంలో రోడ్డు నిర్మాణ పనులకు
శంకుస్థాపన చేసిన మంత్రి డాక్టర్ డోలా శ్రీ బాల వీరాంజనేయస్వామి





(షణ్ముఖ వెలుగు, టంగుటూరు, సెప్టంబర్ 29)

పల్లె పండుగ 3.0 కార్యక్రమంలో భాగంగా కొండపి నియోజకవర్గంలో రూ. 24.2 కోట్లతో 13 కనెక్టివిటీ రోడ్లు నిర్మిస్తున్నామని రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి డాక్టర్ డోలా శ్రీ బాల వీరాంజనేయస్వామి అన్నారు. పల్లె పండుగ 3.0 లో భాగంగా టంగుటూరు మండలం శివపురంలో ఎన్ హెచ్ 16 నుండి నాయుడుపాలెం రోడ్డు వరకు వయా శివపురం మీదుగా రూ.1 కోటి 95 లక్షలతో నిర్మించనున్న తారు రోడ్డు నిర్మాణానికి మంగళవారం నాడు మంత్రి శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా మంత్రి స్వామి మాట్లాడుతూ పల్లె పండుగ 3.0 కార్యక్రమంలో భాగంగా కొండపి నియోజకవర్గంలో రూ.24.2 కోట్లతో 13 కనెక్టివిటీ రోడ్లు నిర్మిస్తున్నామని తెలిపారు. గత టీడీపీ ప్రభుత్వ హయాంలో (2018 ఫిబ్రవరిలో) ఏషియన్ బ్యాంకు నుంచి పనులు తీసుకొచ్చామని, కానీ గత వైసీపీ అసమర్థ ప్రభుత్వ నిర్లక్ష్యం వల్ల ఆ ప్రాంత ప్రజలు రోడ్ల నిర్మాణానికి నోచుకోలేదన్నారు. తిరిగి కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక మళ్లీ రోడ్ల నిర్మాణం చేపట్టామన్నారు. పల్లె పండుగ 3.0 లో భాగంగా రాష్ట్రంలో రూ.11,085 కోట్లతో అభివృద్ధి పనులు చేపడుతున్నట్లు మంత్రి డాక్టర్ స్వామి తెలిపారు. గ్రామాల్లో పెద్ద ఎత్తున అభివృద్ధి కార్యక్రమాలకు కృషి చేస్తున్న ప్రధాని మోదీ, సీఎం చంద్రబాబు నాయుడు, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్, మంత్రి నారా లోకేశ్‌కి ఈ సందర్భంగా మంత్రి డోలా శ్రీ బాల వీరాంజనేయస్వామి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.

రోడ్లు ఇవే..... పల్లె పండుగ 3.0లో కొండపి నియోజకవర్గంలో రూ. 24.2 కోట్లతో నిర్మించనున్న 13 కనెక్టివిటీ రోడ్ల వివరాలు ఇలా ఉన్నాయి.. రూ.3 కోట్లతో పొన్నలూరు మండలం చెన్నిపాడు నుండి ఎదురువారిపాలెం వరకు బీటీ రోడ్డు నిర్మాణం. రూ.1 కోటి 65 లక్షలతో పొన్నలూరు మండలం తిమ్మపాలెం మీదుగా శివన్న పాలెం బీటీ రోడ్డు నిర్మాణం. రూ.75 లక్షలతో పొన్నలూరు మండలం చెంచుపాలెం నుండి మూలేవారిపల్లి వరకు బీటీ రోడ్డు నిర్మాణం. రూ.85 లక్షలతో పొన్నలూరు మండలం ాఎ రోడ్డు నుండి తేటుపేట వరకు బీటీ రోడ్డు నిర్మాణం. రూ.2 కోట్ల 40 లక్షలతో పొన్నలూరు నుండి మంగపతిపాలెం వరకు బీటీ రోడ్డు నిర్మాణం రూ.1 కోటి 90 లక్షలతో పొన్నలూరు మండలం ఓ మేకపాడు నుండి ఓరుగంటి వారి పాలెం వరకు బీటీ రోడ్డు నిర్మాణం. రూ.75 లక్షలతో పొన్నలూరు మండలం మాలపాడు నుండి చెంచుపాలెం వరకు బీటీ రోడ్డు నిర్మాణం. రూ.59 లక్షలతో సింగరాయకొండ మండలం ాఎ రోడ్డు నుండి చినకనుమళ్ల వరకు సీసీ రోడ్డు నిర్మాణం.

రూ.64 లక్షలతో మర్రిపూడి మండలం అయ్యపురాజు పాలెంలో సిసి రోడ్డు నిర్మాణం. రూ.3 కోట్ల 90 లక్షలతో మర్రిపూడి మండలం గుండ్ల సముద్రం నుండి రాజుపాలెం ఎస్టీ కాలనీ - నరసింహస్వామి దేవాలయం వరకు బీటీ రోడ్డు నిర్మాణం. రూ.2 కోట్ల 22 లక్షలతో మర్రిపూడి మండలం ాా రోడ్డు నుండి అయ్యవారిపాలెం వరకు బీటీ రోడ్డు నిర్మాణం. రూ. 1 కోటి 95 లక్షలతో టంగుటూరు మండలం చీన 16 నుండి నాయుడుపాలెం వరకు వయా శివపురం మీదుగా బీటీ రోడ్డు నిర్మాణం. రూ.3 కోట్ల 60 లక్షలతో టంగుటూరు మండలం కారుమంచి నుంచి జయవరం వరకు బీటీ రోడ్డు నిర్మాణాలు చేపడతామన్నారు.

మూలబాట వీధి ప్రాథమిక పాఠశాలలో యాజమాన్య కమిటీ సమావేశం




(షణ్ముఖ వెలుగు, మైదుకూరు, సెప్టంబర్ 29)

మూలబాట వీధి ప్రాథమిక పాఠశాలలో మంగళవారం పాఠశాల యాజమాన్య కమిటీ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థుల తల్లిదండ్రుల నుంచి కమిటీ సభ్యులను ఎంపిక చేశారు. నూతన ాావీజ చైర్మన్‌గా కోడూరు సుకన్యను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ సమావేశంలో పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు చెన్నమ్మ, ఉపాధ్యాయులు టి. నాగరాజు, అంగన్వాడీ టీచర్ అన్నపూర్ణ పాల్గొన్నారు. పాఠశాల అభివృద్ధి, విద్యార్థుల విద్యా ప్రమాణాల పెంపు, మౌలిక వసతుల అభివృద్ధి, విద్యార్థుల సమగ్ర వికాసం తదితర అంశాలపై చర్చించారు. పాఠశాల అభివృద్ధిలో తల్లిదండ్రులు, ఉపాధ్యాయుల సమన్వయం మరియు భాగస్వామ్యం ఎంతో కీలకమని సమావేశంలో పేర్కొన్నారు. ఈ కార్యక్రమానికి విద్యార్థుల తల్లిదండ్రులతో పాటు క్లస్టర్ ఇన్‌చార్జి పందిటి పెద్దయ్య, పట్టణ తెలుగు యువత ముడియం ప్రసాద్, రేషన్ డీలర్ పందిటి సురేష్, ఆసిఫ్ నాయుడు తదితరులు హాజరై నూతన ాావీజ కమిటీ సభ్యులకు అభినందనలు తెలిపారు. పాఠశాల అభివృద్ధి, విద్యార్థుల భవిష్యత్తు, తల్లిదండ్రుల భాగస్వామ్యాన్ని లక్ష్యంగా చేసుకుని నూతన ాావీజ కమిటీ సమర్థవంతంగా పనిచేసి పాఠశాల అభివృద్ధికి మరింతగా కృషి చేయాలని ఆకాంక్షించారు. చైర్మన్ కోడూరు సుకన్యతో పాటు నూతన కమిటీ సభ్యులకు పలువురు శుభాకాంక్షలు తెలిపారు.

పొదిలి పట్టణంను అభివృద్ధిలో పరుగులు పెట్టిస్తాం

మార్కాపురం ఎమ్మెల్యే కందుల నారాయణరెడ్డి



(షణ్ముఖ వెలుగు, మార్కాపురం టౌన్, సెప్టంబర్ 29)

పొదిలి పట్టణాన్ని అభివృద్ధిలో పరుగులు పెట్టిస్తానని మార్కాపురం ఎమ్మెల్యే కందుల నారాయణరెడ్డి అన్నారు. మంగళవారం పొదిలి పట్టణంలోని ఆంధ్ర బ్యాంక్ రోడ్, మాయాబజార్, బెస్తపాలెం, ప్రకాష్ నగర్, ఇస్లాంపేట, బీసీ కాలనీ, బ్యాంక్ కాలనీ, పోతవరం ఎస్సీ కాలనీ, కంబాలపాడు గ్రామాల్లో వివిధ సీసీ రోడ్లకు ఆయన శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కందుల నారాయణరెడ్డి అసంతం పొదిలి పట్టణంలో బైక్ ను స్వయంగా నడుపుతూ ప్రజలను ఉత్తేజపరిచారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కందుల మాట్లాడుతూ గత ప్రభుత్వ హయాంలో పొదిలి పట్టణంలో కనీసం ఒక్క రోడ్డు వేసిన పాపాన పోలేదన్నారు. దాంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడ్డారని, కానీ ఇప్పుడు హెచ్ఏఎం కింద రూ.20 కోట్ల రూపాయల నిధులతో పొదిలి పట్టణంలోని ప్రతి వార్డులో సీసీ రోడ్లు వేసి ప్రజా రవాణాని మెరుగుపరుస్తున్నామన్నారు. అభివృద్ధి అనేది ఒక్క కూటమి ప్రభుత్వం తోనే సాధ్యమని, గత పాలకులు ప్రజలను వంచించారని, ఎక్కడ చూసినా అరాచకాలు, దౌర్జన్యాలతో రాజ్యమేలారని, కానీ తాము సంక్షేమం, అభివృద్ధి రెండు కళ్ళతో పరిపాలన సాగిస్తున్నామని, ఇప్పటికే మార్కాపురం ప్రత్యేక జిల్లా ప్రకటించామని తద్వారా అన్ని వర్గాల్లో ఆనందం వ్యక్తం అవుతుందన్నారు. వెలుగొండ ప్రాజెక్టును పూర్తి చేసి నల్లమల సాగర్‌కు నీరు అందించామన్నారు. హార్టికల్చర్ హబ్‌తో పొదిలి మండల ప్రజలు ఎంతో లబ్ధి పొందుతారని, రామతీర్థం రిజర్వాయర్ నుండి అమృత్ 2 పథకం కింద రూ.169 కోట్ల రూపాయలతో పొదిలి పట్టడానికి ఇంటింటికి పైప్‌లైన్ ద్వారా త్రాగునీరు అందించబోతున్నామన్నారు. ఇలా మన ప్రభుత్వం అభివృద్ధి చేస్తుంటే వైసీపీ నాయకులు ఏం చేయాలో చేతకాక





లేనిపోని విమర్శలు గుప్పిస్తున్నారని, ప్రజలు వాటిని నమ్మవద్దని ఇంతకుముందు ఎప్పుడు లేని విధంగా నియోజకవర్గాన్ని అభివృద్ధి చేస్తున్నామన్నారు. ఎమ్మెల్యే వెంట పొదిలి మండల, పట్టణ అధ్యక్షులు దోర్నాల అంజిరెడ్డి, ముల్లా ఖుద్దూస్, పొదిలి నగర పంచాయతీ క్లస్టర్ ఇన్‌ఛార్జి వరికుంట్ల అనిల్ (పండు), మాజీ శివాలయం కమిటీ ఛైర్మన్ సామంతపూడి నాగేశ్వరరావు, జిల్లా ముస్లిం మైనార్టీ సెల్ అధ్యక్షులు షేక్ రసూల్ మహమ్మద్, పొదిలి పట్టణ ఆర్యవైశ్య సంఘం కార్యదర్శి పందిటి మురళి, ఏఎంసి డైరక్టర్ సోమిశెట్టి శ్రీదేవి, మాజీ వార్డు మెంబర్ జ్యోతి మల్లిఖార్జున, మండల ప్రధాన కార్యదర్శి కాటూరి శ్రీను, ఇతర నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

బద్వేల్‌లో ప్రధాని మోదీ జన్మదిన వేడుకలు అంగన్‌వాడీ టీచర్లకు ఘన సన్మానం



(షణ్ముఖ వెలుగు, బద్వేల్, సెప్టంబర్ 29)

భారత ప్రధానమంత్రి నరేంద్ర మోదీ పుట్టినరోజును పురస్కరించుకుని బద్వేల్ పట్టణంలో బీజేపీ మరియు అనుబంధ విభాగాల ఆధ్వర్యంలో సేవా కార్యక్రమాలను ఘనంగా నిర్వహించారు. ఇందులో భాగంగా సమాజంలో నిరుపేద పిల్లలు, గర్భిణుల సంరక్షణ కోసం నిరంతరం శ్రమిస్తున్న 20 మంది అంగన్‌వాడీ టీచర్లను ఘనంగా సత్కరించారు. బీజేవైఎం రాష్ట్ర కార్యవర్గ సభ్యులు, ఆంధ్రప్రదేశ్ ఆర్యవైశ్య మహాసభ స్టేట్ యువజన సంఘం పొలిటికల్ కమిటీ వైస్ చైర్మన్ కొలిశెట్టి పవన్ కుమార్, బీజేపీ పట్టణ అధ్యక్షులు వెంకటసుబ్బయ్య, ఓబీసీ మోర్చా పట్టణ అధ్యక్షులు రవీంద్రల సంయుక్త ఆధ్వర్యంలో ఈ సన్మాన కార్యక్రమం అత్యంత వైభవంగా జరిగింది. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ సమాజ శ్రేయస్సు కోసం, దేశ భవిష్యత్తు అయిన చిన్నారుల సంరక్షణ కోసం అంగన్‌వాడీ కార్యకర్తలు అందిస్తున్న సేవలు అమూల్యమైనవని తెలిపారు. ప్రధాని మోదీ జన్మదినం సందర్భంగా వారిని గౌరవించుకోవడం ఎంతో సంతోషంగా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో అంగన్‌వాడీ సూపర్వైజర్ అరుణ, రాష్ట్ర కార్యదర్శి బొమ్మన విజయ్, టీడీపీ యువ నాయకులు మనోజ్, లక్ష్మీదేవి, టౌన్ జనరల్ సెక్రెటరీ ఆంజనేయులతో పాటు పెద్ద సంఖ్యలో బీజేపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు. ప్రధాని మోదీ నిండు నూరేళ్లు ఆయురారోగ్యాలతో వర్ధిల్లాలని, దేశాన్ని మరింత ప్రగతి పథంలో నడిపించాలని ఈ సందర్భంగా వారు ఆకాంక్షించారు.

మార్కాపురం పట్టణాన్ని అభివృద్ధికి చిరునామాగా మారుస్తా మార్కాపురం ఎమ్మెల్యే కందుల







(షణ్ముఖ వెలుగు, మార్కాపురం టౌన్, సెప్టంబర్ 29)

మార్కాపురం పట్టణాన్ని అభివృద్ధికి చిరునామాగా మారుస్తానని మార్కాపురం ఎమ్మెల్యే కందుల నారాయణరెడ్డి స్పష్టం చేశారు. మంగళవారం మార్కాపురం ఎమ్మెల్యే కందుల నారాయణరెడ్డి పట్టణంలోని 32, 35 వార్డుల్లో పర్యటించి నూతన సిసి రోడ్లకు శంకుస్థాపన చేశారు. ఈ కార్యక్రమానికి విచ్చేసిన ఎమ్మెల్యే కందుల నారాయణరెడ్డికి మహిళలు, చిన్నారులు పెద్ద ఎత్తున స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ హెచ్ఏఎం పథకం ద్వారా మార్కాపురం పట్టణానికి రూ.35 కోట్ల రూపాయల నిధులు మంజూరయ్యాయని, ఈ నిధుల ద్వారా పట్టణంలో అంతర్గత సిసి రోడ్లను భారీ ఎత్తున నిర్మిస్తామన్నారు. తద్వారా అంతర్గత రోడ్లలో ఎటువంటి ట్రాఫిక్ ఇబ్బందులు లేకుండా ప్రజలు ప్రయాణం సాగిస్తారని, మార్కాపురం జిల్లా కేంద్రమైన మార్కాపురం పట్టణానికి ఈ అంతర్గత సిసి రోడ్లు ఎంతగానో అభివృద్ధికి దోహదపడతాయన్నారు. పెరిగిన జనాభా దృష్ట్యా రోడ్లు అత్యంత అవసరమని, ప్రతిరోజు మార్కాపురం పట్టణానికి కొన్ని వేల మంది రాకపోకలు సాగిస్తున్నారని, రోడ్లే కాక మరిన్ని మౌలిక సదుపాయాలు మార్కాపురం పట్టణానికి కల్పించి త్వరలోనే మార్కాపురాన్ని అభివృద్ధి చెందిన పట్టణంగా తీర్చిదిద్దుతానని అన్నారు. ఈ కార్యక్రమంలో ఆయన వెంట మార్కాపురం పట్టణ తెలుగుదేశం నాయకులు, ఆయా వార్డు ప్రజలు భారీ ఎత్తున పాల్గొన్నారు.

నడకతో గుండెకు రక్షణ డాక్టర్ బిఎంవి కృష్ణ చైతన్య హార్ట్ డే సందర్భంగా రోబోతో వినూత్న అవగాహన ర్యాలీ



(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, సెప్టంబర్ 29)

మనిషి రోజువారి దినచర్యలో భాగంగా నడకని ఎంచుకుంటే గుండె జబ్బులు నివారణ ఉంచుకోవచ్చని చైతన్య కార్డియా సెంటర్ అధినేత డాక్టర్ బిఎంవి కృష్ణ చైతన్య పేర్కొన్నారు. వరల్డ్ హార్ట్ డే సందర్భంగా అంజయ్య రోడ్ లోని చైతన్య కార్డియా సెంటర్ నుండి రోబోతో ప్రజలకు అవగాహన కలిగిస్తూ కలెక్టరేట్ వరకు ర్యాలీ నిర్వహించారు. ఈ ర్యాలీని సీనియర్ వైద్యులు డాక్టర్ బి.వి. ఎస్ వరప్రసాద్ జెండా ఊపి ప్రారంభించారు. ప్రస్తుతం ఉన్న పరిస్థితుల్లో మనిషి ఆరోగ్యాన్ని కూడా చూసుకోలేని పరిస్థితికి వచ్చిందని అన్నారు. ఆరోగ్యాన్ని కాపాడుకున్నప్పుడు మనిషి జీవన విధానం మెరుగుపడుతుందని అన్నారు. ఆహార పదార్థాలు వాడకంలో మార్పులు వచ్చాయని అందువలన ఎక్కువగా గుండె జబ్బులు చిన్నతనంలోనే వస్తున్నాయని అన్నారు. చిన్నతనం నుంచే ఆహార అలవాట్లను క్రమ పద్ధతిలో ఉంచుకుంటూ ఎలాంటి వ్యాధి సోకిన అనవసరమైన మందులను వాడుకోకుండా ఉండాలి అన్నారు. అనవసరమైనటువంటి జింక్ ఫుడ్స్ తిని అనారోగ్యాన్ని కొని తెచ్చుకుంటున్నారని ఏదైనా చిన్న గుండెకు సంబంధించిన సమస్య వచ్చినప్పుడు వెంటనే గుండె వైద్యులను సంప్రదించి ఆరోగ్య సూత్రాలను పాటించినప్పుడు మనిషి జీవన విధానం బాగుంటుందని ఆ దిశగా ఈ వరల్డ్ హార్ట్ డే రోజున అందరూ నడక ని ప్రారంభించాలని ఆరోగ్యాన్ని కాపాడుకోవాలని అన్నారు. ప్రతి ఒక్కరూ తమ ఆరోగ్య పరిరక్షణకు ఒక మంచి అడుగు వేయాలని నడకని రోజువారి జీవితంలో భాగంగా చేసుకోవాలని రోజుకు 7000 అడుగులు సుమారు 6 కిలోమీటర్లు నడిస్తే గుండె ఆరోగ్యంగా ఉంటుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో రోబో ఒక వినూత్నంగా డాన్స్ వేస్తూ అభివాదం చేస్తూ ప్రజలను ఆకర్షితులను చేసింది. ఈ కార్యక్రమంలో హాస్పిటల్ వైద్యులు, సిబ్బంది పాల్గొన్నారు.







పల్లె పండుగ సభకు భారీగా తరలివెళ్లిన కూటమి పార్టీల శ్రేణులు ఎమ్మెల్యే ఇంటూరి ఆధ్వర్యంలో వెల్లువెత్తిన ఉత్సాహం

(షణ్ముఖ వెలుగు, కందుకూరు, సెప్టంబర్ 29)

ఉదయగిరి నియోజకవర్గం వరికుంటపాడు మండలం రామాపురంలో పల్లె పండుగ 3.0 కార్యక్రమాన్ని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు గారు మంగళవారం ప్రారంభించగా ఆ కార్యక్రమానికి కందుకూరు నియోజకవర్గం నుంచి పెద్ద సంఖ్యలో తరలి వెళ్లారు. ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు గారి ఆధ్వర్యంలో ప్రతి గ్రామం నుంచి వేలాదిగా జనం బయలుదేరి వెళ్లారు. సుమారు 200 బస్సులు, 150కి పైగా కార్లలో తెలుగుదేశం, బిజెపి, జనసేన పార్టీల నాయకులు, కార్యకర్తలు ఉత్సాహంగా సభా ప్రాంగణానికి చేరుకున్నారు. వలేటివారిపాలెంలో టీడీపీ సీనియర్ నాయకులు, మాజీ మంత్రి దేవినేని ఉమామహేశ్వరరావు, ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావులు జెండా ఊపడంతో బస్సులు బయలుదేరాయి. కందుకూరు పట్టణం సహా 5 మండలాల నుంచి యువకులు, మహిళలు పెద్ద సంఖ్యలో తరలివచ్చి కార్యక్రమంలో పాలుపంచుకున్నారు. మధ్యలో మాలకొండ దేవస్థానం సమీపంలోని రాజుగారి కొష్టాలు వద్ద ఎమ్మెల్యే గారి ఆధ్వర్యంలో వేలాదిమందికి భోజన వసతి ఏర్పాటు చేశారు. అనంతరం బస్సులు, కార్లు ర్యాలీగా రామాపురం చేరుకోగా అక్కడి కార్యక్రమంలో ఉత్సాహంగా పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ పరిశీలకురాలు ఎం. శ్రావణిరెడ్డి, ఏఎంసీ చైర్మన్ రాయపాటి సుభాషిని శ్రీనివాసరావు, పట్టణ టిడిపి అధ్యక్షులు దామా మల్లేశ్వరరావు, మండల పార్టీల అధ్యక్షులు రాచగర్ల సుబ్బారావు, పూరిమిట్ల గురునాథం, జనిగర్ల నాగరాజు, బుస్సారెడ్డి కృష్ణారెడ్డి, మాదాల లక్ష్మీనరసింహం, గ్రామ, వార్డు అధ్యక్షులు, అనుబంధ సంఘాల కమిటీ సభ్యులు పాల్గొన్నారు.










స్థానిక సంస్థల ఎన్నికలను సమర్థవంతంగాఎదుర్కొంటాం

ధైర్యంగా పోటీ చేయండి
మీ వెంటే నేను ఉంటా
మన ప్రభుత్వం వచ్చాక
మిమ్మల్ని అగ్రస్థానంలో కూర్చోబెట్టే బాధ్యత నాది
కష్టకాలంలో పార్టీ జెండాను మోసిన
ప్రతి కార్యకర్తను పార్టీ ఎప్పటికీ మరచిపోదు
ప్రతి గ్రామంలో పార్టీని క్షేత్రస్థాయి నుంచి
మరింత బలోపేతం చేయాలి
కూటమి ప్రభుత్వ వైఫల్యాలను ప్రజల్లోకి
తీసుకెళ్తాం
ప్రతి పార్టీ సభ్యుడికీ ఐడీ కార్డు ఇస్తాం
మైదుకూరు మాజీ ఎమ్మెల్యే
శెట్టిపల్లె రఘురామిరెడ్డి



(షణ్ముఖ వెలుగు, మైదుకూరు, సెప్టెంబర్ 29)
మైదుకూరు నియోజకవర్గంలోని చాపాడు మండలంలోని అల్లాడుపల్లె దేవలాలు లోని శ్రీ లక్ష్మీ చెన్నకేశవ స్వామి కళ్యాణ మండపం నందు చాపాడు మండల విస్తృతస్థాయి సమావేశం నిర్వహించారు. రానున్న స్థానిక సంస్థల ఎన్నికలకు పార్టీ శ్రేణులను సన్నద్ధం చేయడం, క్షేత్రస్థాయిలో పార్టీని మరింత బలోపేతం చేయడమే లక్ష్యంగా ఈ సమావేశం జరిగింది. ఈ సమావేశానికి మాజీ మైదుకూరు ఎమ్మెల్యే శెట్టిపల్లె రఘురామిరెడ్డి హాజరయ్యారు.

ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే మాట్లాడుతూ రానున్న స్థానిక సంస్థల ఎన్నికలను వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ సమర్థవంతంగా ఎదుర్కొంటుందని తెలిపారు. పార్టీకి ప్రజాబలం, కార్యకర్తల బలం ఉందని, ప్రతి నాయకుడు, కార్యకర్త సమన్వయంతో పనిచేసి పార్టీని క్షేత్రస్థాయి నుంచి బలోపేతం చేయాలని పిలుపునిచ్చారు. వైఎస్సార్‌సీపీ ప్రభుత్వ హయాంలో అమలు చేసిన సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలను ప్రజల్లోకి తీసుకెళ్లడంతో పాటు, కూటమి ప్రభుత్వం ఇచ్చిన హామీలు, పాలనలోని వైఫల్యాలను ప్రజలకు వివరించాలని సూచించారు. “అక్రమ కేసులకు కార్యకర్తలు ఎవరూ భయపడాల్సిన అవసరం లేదు. ప్రతి కార్యకర్తకు పార్టీ అండగా ఉంటుంది” అని నాయకులు భరోసా ఇచ్చారు. అధికారం శాశ్వతం కాదని, అధికారులు నిష్పక్షపాతంగా వ్యవహరించాల్సిన బాధ్యత ఉందని మాజీ ఎమ్మెల్యే శెట్టిపల్లె రఘురామిరెడ్డి గారు పేర్కొన్నారు.చాపాడు మండలంలో పార్టీని బలోపేతం చేసి, స్థానిక సంస్థల ఎన్నికల్లో పార్టీ అభ్యర్థుల విజయమే లక్ష్యంగా పనిచేయాలని పార్టీ శ్రేణులకు పిలుపునిచ్చారు. టీడీపీ నాయకులు



ప్రజలపై నమ్మకం కోల్పోయారు అని మాజీ ఎమ్మెల్యే శెట్టిపల్లె రఘురామిరెడ్డి విమర్శించారు. ప్రజల మద్దతుతో ఎన్నికలను ఎదుర్కొనే బదులు పోలీసు వ్యవస్థను అడ్డుపెట్టుకుని ఎన్నికలను నిర్వహించాలని చూస్తున్నారని ఆరోపించారు. అలాగే వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ సభ్యత్వం పొందిన ప్రతి ఒక్కరికీ పార్టీ ఐడీ కార్డులు అందజేస్తామని తెలిపారు. ప్రజలు అభివృద్ధిని కోరుకుంటున్నారని, కేవలం మాటలు కాకుండా చేతల్లో అభివృద్ధి చేసి చూపించాలని అన్నారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చి రెండున్నరేళ్లు పూర్తవుతున్నా, అభివృద్ధికి రాష్ట్ర ప్రభుత్వం నుంచి ఎన్ని నిధులు తీసుకొచ్చారో ప్రజలకు వివరించారు. ఈ కార్యక్రమంలో చాపాడు మాజీ ఎంపీపీ తెలిదేల లక్ష్మమయ్య యాదవ్, మాజీ ఉప ఎంపీపీ బాల నరసింహారెడ్డి, మండల కన్వీనర్ రాజాశేఖర్‌రెడ్డి, పార్టీ రాష్ట్ర జాయింట్ సెక్రటరీలు టిఓ పల్లె, రవి శంకర్‌రెడ్డి, సివి సుబ్బారెడ్డి, గూడూరు మహమ్మద్ దస్తగిరి, మాండల నాయకులు సోమల మహేశ్వరరెడ్డి, లోమడ శ్రీకాంత్‌రెడ్డి, గోసుల కిశోర్‌రెడ్డి, మాజీ ఎంపీటీసీ దాసరి మహేష్ యాదవ్, మాజీ సర్పంచ్‌లు ఎర్రగుడి శ్రీనివాసులరెడ్డి, రామాంజనేయులురెడ్డి, జిలా కార్యదర్శి వినయ్ కుమార్‌రెడ్డి, వెంకట్‌రెడ్డి, గంగులయ్య, రాజు, నాగేష్‌రెడ్డి, రాజారెడ్డి, నాగ సుబ్బారెడ్డి, నాగిరెడ్డి, ఓబులరెడ్డి, అబ్బయ్యరెడ్డి, బండి పుల్లయ్య, వీరారెడ్డి, అశోక్, జయసుబ్బారెడ్డి, మండల నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

స్కూల్ మేనేజ్‌మెంట్ కమిటీ ఎన్నిక





(షణ్ముఖ వెలుగు, మైదుకూరు, సెప్టెంబర్ 29)
మైదుకూరు బాలుర పాఠశాలలో నిర్వహించిన స్కూల్ మేనేజ్‌మెంట్ కమిటీ ఎన్నికల్లో చైర్మన్‌గా ముక్కమల్ల చంద్రకళ, వైస్ చైర్మన్‌గా వేంపల్లి శివశంకర్‌ను, 13 మంది సభ్యులను ఎన్నుకున్నారు. నూతనంగా ఎన్నికైన చైర్మన్ చంద్రకళ, వైస్ చైర్మన్ శివశంకర్ లకు పాఠశాల ప్రధానోపాధ్యాయులు గోశెట్టి రామ్మోహన్ ఆధ్వర్యంలో అభినందనలు తెలుపుతూ ఉపాధ్యాయుని, ఉపాధ్యాయ వర్గం బోధనేతర సిబ్బంది సన్మానం చేశారు. ఈ సందర్భంగా నూతనంగా ఎన్నికైన చైర్మన్ చంద్రకళ మాట్లాడుతూ విద్యార్థుల శ్రేయస్సును దృష్టిలో పెట్టుకుని పాఠశాల అభివృద్ధికి ఎమ్మెల్యే పుట్టా సుధాకర్ యాదవ్ సహకారంతో పాఠశాలలో విద్యార్థులు ఇష్టంగా చదువుకోవడానికి కావలసిన మౌలిక వసతులు కల్పించడానికి కృషి చేస్తామని హామీ ఇచ్చారు.

మాచర్ల గర్ల్స్ హై స్కూల్ ఎస్ఎంసి చైర్మన్‌గా శివకోటయ్య నాయక్



(షణ్ముఖ వెలుగు, మాచర్ల టౌన్, సెప్టెంబర్ 29)
మాచర్ల పట్టణంలోని గర్ల్స్ హై స్కూల్ విద్యా కమిటీ చైర్మన్‌గా రమావత్ శివకోటయ్య నాయక్ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. హై స్కూల్ హెచ్ఎం ఉషారాణి ఆధ్వర్యంలో హై స్కూల్ విద్యా కమిటీ ఎన్నికలు మంగళవారం నిర్వహించారు. విద్యార్థుల తల్లిదండ్రులు 15 మంది కమిటీ సభ్యులను ఎన్నుకొన్నారు. ఈ సభ్యులందరూ శివ కోటయ్య నాయక్ ను ఏకగ్రీవంగా బలపరిచారు. ఈ సందర్భంగా బిజెపి మాచర్ల టౌన్ అధ్యక్షుడు ఓర్సు క్రాంతి కుమార్, ప్రధాన కార్యదర్శి ఏచూరి సురేష్, సీనియర్ నాయకులు పోకూరి కాశీపతి, ఉపాధ్యక్షుడు వరకవి రాజు లు శివకోటయ్య నాయక్ ను ఘనంగా సన్మానించి అభినందించారు.

పల్లె పండుగ 3.0 తో గ్రామాల రూపురేఖలు మారతాయి ఎంపిడిఓ



(షణ్ముఖ వెలుగు, చిన్నగంజాం, సెప్టెంబర్ 29)
పల్లె పండుగ 3.0 ద్వారా గ్రామాల రూపురేఖలు మారతాయని మండల ఎంపిడిఓ కె ధనలక్ష్మి అన్నారు.చిన్నగంజాం (వీ) చింతగుంపల్లి గ్రామంలో పల్లె పండుగ 3.0 కార్యక్రమంలో బాగంగా మంగళవారం ఎపిఓ జె లక్ష్మీ దేవితో కలసి గ్రామనికి చెందిన కొణిదల శ్రీనివాసరావు క్యాటిల్ షేడ్స్ భూమి పూజ కార్యక్రమన్ని నిర్వహించారు. పాడి రైతులకు క్యాటిల్ షేడ్స్‌తో ఆర్థికంగా భరోసా కలుగుతుందని ఎంపిడిఓ అన్నారు. ఈ కార్యక్రమంలో చిన్నగంజాం మండలం ఎంపీడీవో కె ధనలక్ష్మి, ఎమ్మెల్యే శాంసన్, జిఓ శ్రీనివాసరావు, ఎపిఓ జె లక్ష్మీదేవి, పంచాయతీ కార్యదర్శి అనూష, వివిజి రామ్ జి సిబ్బంది పాల్గొన్నారు.

గుర్రపుశాల ఎస్ఎంసి చైర్మన్‌గా చెదులపల్లి యెహోషువ

(షణ్ముఖ వెలుగు, యర్రగొండపాలెం, సెప్టెంబర్ 29)



మండలంలోని గుర్రపుశాల గ్రామ ప్రాథమిక పాఠశాలలో మంగళవారం విద్యాశాఖ ఆధ్వర్యంలో పాఠశాల విద్యా కమిటీ ఎన్నికలను నిర్వహించారు. ఈ ఎన్నికల్లో కమిటీ చైర్మన్‌గా చెదులపల్లి యెహోషువ, వైస్ చైర్మన్‌గా మామిళ్ళ నాగేశ్వరరావు ఎన్నికయ్యారు. అనంతరం నూతనంగా ఎన్నికైన చైర్మన్, వైస్ చైర్మన్‌తో పాటు కమిటీ సభ్యులతో ప్రమాణ స్వీకారం చేయించారు. పాఠశాల అభివృద్ధి, విద్యార్థులకు మెరుగైన విద్యా సౌకర్యాలు కల్పించేందుకు కమిటీ సమన్వయంతో పనిచేయాలని ఈ సందర్భంగా సూచించారు. అనంతరం నూతనంగా ఎన్నికైన చైర్మన్, వైస్ చైర్మన్‌లను అభినందించారు. ఈ కార్యక్రమంలో హెడ్మాస్టర్ మేడ రామలింగయ్య ఉపాధ్యాయులు కన్నమనేని సుబ్బారావు, ముండ్ల కాంతారావు, వైదన వెనిజులా, తల్లిదండ్రులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

మార్కాపురం జిల్లాలో సజావుగా ముగిసిన ఎస్ఎంసి ఎన్నికలు







(షణ్ముఖ వెలుగు స్టాఫ్ రిపోర్టర్, మార్కాపురం, సెప్టెంబర్ 29)
మార్కాపురం జిల్లాలో పాఠశాల యాజమాన్య కమిటీ (ఎన్ఎంసీ) ఎన్నికలు సజావుగా ముగిశాయి. జిల్లాలోని మొత్తం 955 ప్రభుత్వ పాఠశాలలు ఉండగా 909 స్కూళ్లలో ఎన్నికలు జరిగినట్లు జిల్లా విద్యాధికారి సామా సుబ్బారావు తెలిపారు. 34 స్కూళ్లలో కోరం లేక ఎన్నికలు వాయిదా వేసినట్లు చెప్పారు. 12 పాఠశాలల్లో జీరో ఎన్రోల్మెంట్ జరిగినట్లు చెప్పారు.

ఎస్ఎంసి ఎన్నికల్లో టీడీపీ బలపరిచిన అభ్యర్థుల ఏకగ్రీవ విజయం

ఆంధ్రప్రదేశ్‌లో జరిగిన స్కూల్ మేనేజ్‌మెంట్ కమిటీ ఎన్నికల్లో పెద్దారవీడు మండలం, లితంగిరాలపల్లి, దేవరాజు గట్టు, చర్లపల్లి, బద్వీడు, కంభం పాడు, రామయపాలెం, కొత్తపల్లి, గొబ్బూరు, తోక పల్లి, పంచాయతీలితంగిరాల పల్లి, తమ్మడపల్లి, గ్రామాలలో స్కూల్ చైర్మన్ ఎన్నికలు ప్రశాంతంగా జరిగాయి. బద్వీడు చెర్లోపల్లి జడ్పీ హైస్కూల్ నందు నంద్యాల సుబ్బారెడ్డి, తంగిరాలపల్లి హైస్కూల్ చైర్మన్‌గా దండబోయిన వెంకటరమేష్, తమ్మడపల్లి పాఠశాల చైర్మన్‌గా పోటు శ్రీను, ఎస్సీ పాలెం పాఠశాల చైర్మన్‌గా బికాటపోగు రాజారావు, బద్వీడు గ్రామంలో ఎస్ఎంసి చైర్మన్‌గా మాదాసు కృష్ణవేణి ఏకీక్రవంగా ఎన్నుకోవడం జరిగింది. అలాగే ప్రతి పాఠశాలలో 10 మంది కమిటీ సభ్యులు కూడా ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఎన్నికైన చైర్మన్లు, వైస్ చైర్మన్లు, కమిటీ సభ్యులను ఈ సందర్భంగా ఘనంగా సన్మానించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఆంధ్రప్రదేశ్ రోడ్డు డెవలప్‌మెంట్ కార్పొరేషన్ డైరెక్టర్ బి నక్కా శ్రీను, చెర్లోపల్లి సర్పంచ్ ఆకుమల శ్రీనివాసరెడ్డి, టిడిపి నాయకులు తిరుపాల గౌడ్ మాజీ సర్పంచ్, యూనిట్ ఇంచార్జ్ తోకల ఎల్లయ్య, లిబి, మాజీ విద్యా కమిటీ చైర్మన్ దండబోయిన వెంకటేశ్వర్లు, గ్రామ పెద్దలు, విద్యార్థుల తల్లిదండ్రులు, తదితరులు పాల్గొన్నారు. మన పాఠశాలలు మరింత అభివృద్ధి చెందాలని, విద్యార్థులకు మెరుగైన వసతులు అందాలని, విద్యార్థుల భవిష్యత్తు బంగారు మయం కావాలనే ఆకాంక్షతో అందరం కలిసి పాఠశాలల అభివృద్ధికి కృషి చేయాలని పిలుపునిచ్చారు.



On behalf of PRINTER, PUBLISHER OWNED BY OBULASETTY RADHAKRISHNA DASS AND PRINTED AT HARI PRINTERS AND PUBLICATIONS, FLOT 51, NEAR B.V.SUBBAIAH SCHOOL ROAD, PERNAMITTA, SANTANUTALAPADU (MANDAL), PRAKASAM/ONGOLE (Dt), ANDHRA PRADESH, PIN : 523225. Mobile : 9494177939, RNI : APTEL/2023/89152, e-mail : rkreport9@gmail.com. E-Paper : shanmukhavelugu.com

పల్లెల్లో అభివృద్ధి వెలుగులు
పల్లె పండుగ 3.0కు శ్రీకారం
కొత్తపట్నం మండలం మాడనూరు గ్రామం నందు రూ.5 కోట్లతో సీసీ రోడ్డు పనులకు శంకుస్థాపన







(షణ్ముఖ వెలుగు, కొత్తపట్నం, సెప్టంబర్ 29)

పల్లె పండుగ 3.0లో భాగంగా కొత్తపట్నం మండలం మాడనూరు గ్రామం నందు రూ.5 కోట్లతో మంజూరైన సీసీ రోడ్డు నిర్మాణ పనులకు ఒంగోలు ఎమ్మెల్యే దామచర్ల జనార్దన్‌రావు, పార్లమెంట్ సభ్యులు మాగుంట శ్రీనివాసులరెడ్డి చేతుల మీదుగా శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా జనార్దన్ మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత గ్రామీణ ప్రాంతాల్లో మౌలిక వసతుల అభివృద్ధి, ప్రజలకు అవసరమైన రోడ్లు, ఇతర అభివృద్ధి పనులకు ప్రాధాన్యత ఇస్తూ కార్యక్రమాలను ముందుకు తీసుకెళ్తోంది అన్ని అన్నారు. పల్లెల్లో ప్రజలకు నేరుగా ఉపయోగపడే శాశ్వత మౌలిక వసతుల కల్పనకు ప్రభుత్వం చేపడుతున్న చర్యల్లో భాగంగానే పల్లె పండుగ 3.0 ద్వారా ఈ పనులు జరుగుతున్నాయి. వివిజి రామ్ జి కార్యక్రమం ద్వారా గ్రామీణ ప్రాంతాల్లో మౌలిక వసతులతో పాటు గ్రామ ఆస్తుల సృష్టికి కూడా అవకాశం కల్పిస్తున్నట్లు జనార్దన్ తెలియజేసారు. ఈ కార్యక్రమంలో కూటమి పార్టీ నాయకులు, అధికారులు పాల్గొన్నారు.

కరేడు4 అంగన్వాడి కేంద్రంలో
పోషణ మహా కార్యక్రమం





(షణ్ముఖ వెలుగు, ఉలవపాడు, సెప్టెంబర్ 29)

ఉలవపాడు మండలం కరేడు సెక్టార్ లోని కరేడు -4 అంగన్వాడి కేంద్రంలో సిడిపిఓ డి. మాధవి లత ఆదేశాల మేరకు సూపర్వైజర్ ఎం. నాగలక్ష్మి ఆధ్వర్యంలో మంగళవారం పోషణ మహా కార్యక్రమం నిర్వహించడం జరిగింది. సూపర్వైజర్ మాట్లాడుతూ ఈ కార్యక్రమం మొత్తం 5 థీమ్స్ గా ఉన్నవి. ప్రతివారం ఒక్కొక్క థీమ్ పైన కార్యక్రమం జరపాలి. అంగన్వాడి కేంద్రంలో తాజాగా వేడిగా భోజనం అనే అంశం పైన మరియు అంగన్వాడీ కేంద్రంలో వారాంతర భోజన క్యాలెండర్ మరియు పోషణ విలువలు కలిగి న మునగాకుతో వంటలు మరియు 3 నుండి 6 సంవత్సరాల పిల్లలను కచ్చితంగా అంగన్వాడి కేంద్రాల్లో ఇచ్చే పోషక ఆహార విలువల గురించి ప్రతి ఒక్క తల్లి అవగాహన కలిగి ఉండాలి. అంతేకాకుండా అంగన్వాడీ కేంద్రంలో ఈసీసీఈ అందుబాటులో ఉండి వారి అభివృద్ధి ఎంతో దోహదపడుతుంది అని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పిల్లలు, తల్లులు, గర్భవతులు, బాలింతలు, ఏఎన్ఎంలు పాల్గొన్నారు.

సుందరయ్య కాలనీలో తీవ్ర డ్రైనేజీ సమస్య
20 ఏళ్లుగా పన్నులు కడుతున్నా తీరని తిప్పలు

సుందరయ్య కాలనీలో సమస్యలను పరిష్కరించాలంటూ కాలినవాసులు వినతి

(షణ్ముఖ వెలుగు, బద్వేల్, సెప్టంబర్ 21)

బద్వేల్ మున్సిపాలిటీ పరిధిలోని 18వ వార్డు స్ఫటిక లింగం శివాలయం ప్రాంతంలో ఉన్న సుందరయ్య కాలనీవాసులు కనీస మౌలిక వసతులు లేక తీవ్ర అవస్థలు పడుతున్నారు. దాదాపు 20 సంవత్సరాలుగా ఇక్కడ నివాసముంటున్న ప్రజలు, మున్సిపాలిటీకి చెల్లించాల్సిన పన్నులను క్రమం తప్పకుండా చెల్లిస్తున్నప్పటికీ అధికారులు మాత్రం కనీస వసతులు కల్పించడంలో పూర్తిగా నిర్లక్ష్యం వహిస్తున్నారని కాలనీవాసులు తీవ్ర ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. కాలనీలో డ్రైనేజీ కాలువలు, సీసీ రోడ్లు లేకపోవడంతో పాటు చుట్టుపక్కల ప్రాంతాల నుంచి వచ్చే మురుగునీరంతా ఇక్కడే నిలిచిపోతోంది. నీరు నిల్వ ఉండి రోడ్డుపై పెద్ద ఎత్తున పాచి పట్టడంతో పాఠశాలలకు వెళ్లే చిన్నారులు, వృద్ధులు, వాహనదారులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు.పాచి పట్టిన రోడ్డుపై కాలు పెట్టాలంటేనే భయపడాల్సిన పరిస్థితి నెలకొంది. ఇప్పటికే పలువురు చిన్నారులు, కాలనీవాసులు ఆ నీటిలో జారిపడి గాయపడిన ఘటనలు కూడా చోటుచేసుకున్నాయి.

దోమల వ్యాప్తి, విష జ్వరాల ముప్పు

రాత్రి వేళల్లో నిలిచిన నీటి నుంచి విపరీతమైన దుర్వాసన వస్తుండటంతో పాటు దోమలు విపరీతంగా పెరిగిపోతున్నాయి. దోమల కాటుతో స్థానికులు తరచూ విష జ్వరాల (డెంగ్యూ, మలేరియా వంటి) బారిన పడుతున్నారని ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.

నాయకులకు విన్నవించినా మారని పరిస్థితి :


ఇటీవల టిడిపి ఇన్చార్జ్ సూర్యనారాయణ రెడ్డి వార్డులో పర్యటించిన సమయంలో కూడా స్థానికులు తమ సమస్యను ఆయన దృష్టికి తీసుకెళ్లారు. నాయకులు మారుతున్నా, అధికారులు వస్తున్నా కనీసం నిలిచిన నీటిని తొలగించేందుకు కూడా మున్సిపల్ సిబ్బంది చర్యలు తీసుకోవడం లేదని నిరసన వ్యక్తం చేస్తున్నారు.

తక్షణమే స్పందించాలని ప్రజాప్రతినిధులకు వినతి

ఇప్పటికైనా మున్సిపల్ అధికారులు, ప్రజాప్రతినిధులు వెంటనే స్పందించి సుందరయ్య కాలనీలో పేరుకుపోయిన డ్రైనేజీ సమస్యను శాశ్వతంగా పరిష్కరించాలని, సీసీ రోడ్లు, కాలువలు నిర్మించి కనీస మౌలిక వసతులు కల్పించాలని స్థానిక ప్రజలు పోతుగంటి నాగూర్ భాష, షేక్ ఖాజాబీ, షేక్ కరీమునిషా, షేక్ గౌస్య తదితరులు విజ్ఞప్తి చేస్తున్నారు.

దోమల వ్యాప్తితో ఇబ్బంది పడుతున్నాం
షేక్ ఖాజాబీ సుందరయ్య కాలనీ మహిళ బద్వేల్

18 వ వార్డు సుందరయ్య కాలనీలో డ్రైనేజీ కాలువలు ఆ ప్రాంతంలో ఎక్కడ నిర్మాణం లేకపోవడంతో నిరంతశీ రోడ్డు పైనే మురికి నీరు స్తంభించి రాత్రి దోమల వ్యాప్తితో అనేక రకాల ఇబ్బందులకు గురవుతున్న ముఖ్యంగా విసజ్వరాలు భారినపడి



ఆసుపత్రిలో వారం నుంచి పది రోజులు పాటు వైద్యం చేపించుకునే పరిస్థితి నెలకొంది దయచేసి ప్రజాప్రతినిధులు, మున్సిపల్ అధికారులు స్పందించి సుందరయ్య కాలనీలో డ్రైనేజీ కాలువలు ఏర్పాటు చేయాలి.

సిసి రోడ్లు ఏర్పాటు చేయాలి
షేక్ కరి మునిషా, 18వ వార్డు బద్వేల్

సుందరయ్య కాలనీలో సిసి రోడ్లు లేక ఆ కాలనీలో ప్రజలు వాహనదారులు రావాలంటేనే అనేక ఇబ్బందులకు గురవుతున్నాం, రాత్రి సమయంలో చుట్టుపక్కల ముళ్ళకంప పదల్లో నుంచి పాములు, విష పురుగులు తిరుగుతున్నాయి చిన్నారులు వృద్ధుల సైతం బయటికి రావాలంటే ఇబ్బందులు తప్పడం లేదు కావున ప్రజాప్రతినిధులు మున్సిపల్ శాఖ అధికారులు స్పందించి కాలనీలో సిసి రోడ్లు ఏర్పాటు చేయాలి,


అలాగే కాలనీలో మురికి కాలువలు ఏర్పాటు చేసి ప్రజలకు మెరుగైన పారిశుద్ధ్య సేవలు అందించాలి.



ఇంటి ముందరే మురికి నీటితో అవస్థలు
పోతుగంటి నాగూర్ భాష

సుందరయ్య కాలనీ వాసి

మున్సిపాలిటీ పరిధి సుందరయ్య కాలనీ లో డ్రైనేజీ కాలువలు లేకపోవడంతో చుట్టుపక్కల మురికి నీరంతా ఇంటి వద్దనే పూర్తి స్తంభించడంతో ఇంటిలోకి వెళ్లాలంటే మురికి నీటిలో నుంచే వెళ్లాల్సిన పరిస్థితి ఏర్పడింది, ముఖ్యంగా చిన్నపిల్లలు ఆ మురికి నీటిలో నుండి ఇంటిలోకి రావాలంటే చాలా ఇబ్బందులకు గురవుతున్నాం, సాయంకాలం సమయంలో దోమల వ్యాప్తి తో దుర్వాసనతో అనేక ఇబ్బందులకు గురవుతున్నాం దయచేసి మున్సిపల్ అధికారులు స్పందించి మురికినీరు నిలవ లేకుండా నీటిని బయటకు పోయే విధంగా తరలించాలి.



కమిషనర్ యం కృష్ణ ఏమన్నారంటే.....

సుందరయ్య కాలనీలో సమస్యలను పరిష్కరిస్తా, మున్సిపాలిటీ పరిధి 18 వ వార్డు సుందరయ్య కాలనీలో నెలకొన్న డ్రైనేజీ సమస్యను తక్షణమే పరిష్కరించే విధంగా చర్యలు తీసుకుంటాం, సుందరయ్య కాలనీ లో సందర్శించి అక్కడ సమస్యలను పూర్తిస్థాయిలో పర్యవేక్షించి వారికి మెరుగైన పారిశుద్ధ సేవలు అందించే విధంగా కృషి చేస్తామని కమిషనర్ తెలిపారు.








విద్యా కమిటీ చైర్మన్, వైస్ చైర్మన్‌లకు జయకృష్ణ అభినందనలు

(షణ్ముఖ వెలుగు, కొరిశపాడు, సెప్టంబర్ 29)

పమిడిపాడు గ్రామ పంచాయతీ పరిధిలో ఉన్న గ్రామాలలో బుధవారం విద్యా కమిటీ ఎన్నికలు ప్రశాంతంగా జరిగాయి. ఈ ఎన్నికలలో టిడిపి సీనియర్ నాయకులు, సొసైటీ చైర్మన్ జాగర్లమూడి జయకృష్ణ బలపరిచిన అభ్యర్థులు చైర్మన్, వైస్ చైర్మన్ లుగా గెలుపొందారు. ఈ సందర్భంగా జయ కృష్ణ వారికి అభినందనలు తెలిపారు. మంత్రి గొట్టిపాటి రవికుమార్ నేతృత్వంలో ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు సహకారంతో పాఠశాలల అభివృద్ధికి మరింత కృషి చేయాలని చైర్మన్, వైస్ చైర్మన్ లకు సూచనలు చేశారు. ప్రభుత్వ పాఠశాలల బలోపేతం అందరి లక్ష్యం కావాలని ఆయన తెలియజేశారు. తన వంతు పూర్తి సహాయ సహకారాలు ఉంటాయని జయ కృష్ణ స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ టిడిపి నాయకులు, అభిమానులు పాల్గొన్నారు.




విద్యా కమిటీ చైర్మన్‌గా రామాంజనేయులు



(షణ్ముఖ వెలుగు, కొరిశపాడు, సెప్టంబర్ 29)

మండలంలోని అనమనమూరు గ్రామ ప్రాథమిక పాఠశాలలో మంగళవారం విద్యాశాఖ ఆధ్వర్యంలో పాఠశాల విద్యా కమిటీ ఎన్నికలను నిర్వహించారు. ఈ ఎన్నికల్లో కమిటీ చైర్మన్‌గా రామాంజనేయులు, వైస్ చైర్మన్‌గా శేషమణి ఎన్నికయ్యారు. అనంతరం నూతనంగా ఎన్నికైన చైర్మన్, వైస్ చైర్మన్‌తో పాటు కమిటీ సభ్యులతో ప్రమాణ స్వీకారం చేయించారు. పాఠశాల అభివృద్ధి, విద్యార్థులకు మెరుగైన విద్యా సౌకర్యాలు కల్పించేందుకు కమిటీ సమన్వయంతో పనిచేయాలని ఈ సందర్భంగా సూచించారు. అనంతరం సర్పంచ్‌ల సంఘం అధ్యక్షుడు జంపు హరిబాబు నూతనంగా ఎన్నికైన చైర్మన్, వైస్ చైర్మన్‌లను అభినందించారు.

సీనియర్ రిపోర్టర్ బానుచందర్ భౌతిక కాయానికి ఎమ్మెల్యే కందుల నివాళులు



(షణ్ముఖ వెలుగు, పొదిలి, సెప్టంబర్ 29)

పొదిలి పట్టణం నందు ఎన్టీవీ రిపోర్టర్ పింగళి బానుచందర్ అనారోగ్యానికి గురై మృతిచెందటం పట్ల మార్కాపురం ఎమ్మెల్యే కందుల నారాయణరెడ్డి తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. బానుచందర్ పార్థివదేహాన్ని మంగళవారం సందర్శించి పూలమాల వేసి నివాళులర్పించారు. కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతిని తెలిపారు. వీరితో పాటు పొదిలి నగర పంచాయతీ క్లస్టర్ ఇన్‌ఛార్జి వరికుంట్ల అనిల్ (పండు), పొదిలి ఏఎంసీ చైర్మన్ డాక్టర్ సయ్యద్ ఇమాంస, మాజీ శివాలయ చైర్మన్ శామంతపూడి నాగేశ్వరావు, జిల్లా మైనార్టీ సెల్ అధ్యక్షులు షేక్ రసూల్ మహమ్మద్, మాజీ సర్పంచ్ కాటూరి నారాయణ ప్రతాప్, టిడిపి నాయకులు ఉన్నారు. జర్నలిస్టులు పాడే మోచి సానుభూతిని తెలిపారు.

గుండె జబ్బులను ముందుగానే గుర్తించండి ఆరోగ్యంగా జీవించండి

(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, సెప్టంబర్ 29)
వరల్డ్ హార్ట్ డే సందర్భంగా ఉపాస్ సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్‌లో గుండె జబ్బుల పై మంగళవారం అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రముఖ గుండె వైద్య నిపుణులు డాక్టర్ మార్తాండం వెంకటేష్ మాట్లాడుతూ మారుతున్న జీవనశైలి కారణంగా వయసుతో సంబంధం లేకుండా యువతలోనూ గుండె జబ్బులు పెరుగుతున్నాయని తెలిపారు. ధూమపానం, మద్యపానం, శారీరక శ్రమ లేకపోవడం, అనారోగ్యకరమైన ఆహారం, అధిక మానసిక ఒత్తిడి, నిద్రలేమి, జన్యుపరమైన కారణాలు గుండె వ్యాధులకు ప్రధాన కారణాలని పేర్కొన్నారు. ముఖ్యంగా తీవ్రమైన ఒత్తిడి, జన్యుపరమైన సమస్యలతో పాటు అధిక శబ్దం వల్ల గుండె కొట్టుకునే వేగంలో మార్పులు సంభవించి అకస్మాత్తుగా కుప్పకూలే పరిస్థితులు ఏర్పడే అవకాశం ఉందన్నారు. రోజువారీ వ్యాయామం, సమతుల్య ఆహారం, ఉప్పు వినియోగం తగ్గించడం, ఒత్తిడిని

మారుతున్న జీవనశైలితో హృద్రోగాల ముప్పు
డాక్టర్ మార్తాండం వెంకటేష్

నియంత్రించుకోవడం, క్రమం తప్పకుండా ఆరోగ్య పరీక్షలు చేయించుకోవడం ద్వారా గుండె జబ్బులను ముందుగానే గుర్తించి చికిత్స పొందవచ్చని సూచించారు. ఉపాస్ హాస్పిటల్ డైరెక్టర్ డాక్టర్ ఉమాపతి చౌదరి మాట్లాడుతూ అత్యాధునిక వైద్య సదుపాయాలతో, అనుభవజ్ఞులైన కార్డియాలజీ, క్రిటికల్ కేర్ వైద్య నిపుణుల పర్యవేక్షణలో గుండె వైద్య విభాగం సేవలు అందిస్తోందన్నారు. డైరెక్టర్ డాక్టర్ ప్రకాష్ చవల మాట్లాడుతూ పేద, మధ్యతరగతి ప్రజలకు అందుబాటులో ఉండేలా కేవలం రూ.999కే కార్డియాలజీ పరీక్షల ప్యాకేజీ, రూ.7,999కే యాంజియోగ్రామ్ ప్యాకేజీ అందిస్తున్నట్లు తెలిపారు. గుండె సమస్యలు ఉన్నవారు, ఆరోగ్య పరీక్షలు చేయించుకోవాలనుకునేవారు ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని కోరారు. డైరెక్టర్ డాక్టర్ అనిల్ కుమార్ మాట్లాడుతూ వరల్డ్ హార్ట్ డే సందర్భంగా వారం రోజుల పాటు కార్డియాలజీ విభాగంలో ఉచిత ఓపీ నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఆరోగ్యశ్రీ పథకం ద్వారా గుండె స్టెంట్లు కూడా వేస్తున్నామని పేర్కొన్నారు. డైరెక్టర్ డాక్టర్ పోకూరి శ్రీనివాస్ మాట్లాడుతూ రానున్న రోజుల్లో ఉపాస్ సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్‌లో అత్యాధునిక లైఫ్ సేవర్ జుజమీ వైద్య సేవలను అందుబాటులోకి తీసుకురానున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో హాస్పిటల్ జనరల్ మేనేజర్ ఆనంద్ కుమార్, మార్కెటింగ్ మేనేజర్ షేక్ ఖాసిం సైదా, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.







యువజన విద్యార్థి జేఏసి నాయకుల ఆధ్వర్యంలో 150 అడుగుల జాతీయ జెండా ప్రదర్శన



(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, సెప్టంబర్ 29)
ఆంధ్రప్రదేశ్ విద్యార్థి యువజన జేఏసీ నాయకులు రాయపాటి జగదీష్ ఆధ్వర్యంలో ఒంగోలు మున్సిపల్ కార్పొరేషన్ 150 సంవత్సరాలు ఉత్సవంలో భాగంగా 150 అడుగుల జాతీయ జెండా ప్రదర్శన మినిస్ట్రీడియం నుంచి చర్చి సెంటర్లో మానవహారం నిర్వహించడం జరిగింది. మాట్లాడుతూ భారతదేశానికి స్వతంత్రం రాకముందే



ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం ఏర్పడక ముందే ప్రకాశం జిల్లా ఏర్పడక ముందే ఒంగోలు మున్సిపల్ కార్పొరేషన్ 1876 నుండి 2026 వరకు 150 సంవత్సరాలు జరుపుకోవడం చాలా సంతోషంగా ఉందన్నారు. ప్రకాశం జిల్లా భారతదేశంలో ఎన్నో ఉద్యమాలకు ఒంగోలు పుట్టినిల్లు అని, ఉద్యమాల గడ్డ ఒంగోలు . మున్సిపల్ కార్పొరేషన్ 150 సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంలో ఎమ్మెల్యే దామచర్ల జనార్దన్ అభివృద్ధి పథంలో నడిపిస్తున్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో భాష్యం స్కూల్ ప్రిన్సిపాల్ వెంకటరమణ, పేస్, ఎన్ఆర్ఐ, గౌతమ్, భాష్యం స్కూల్ విద్యార్థులు, విద్యార్థి చేసిన నాయకులు కొమ్ము రాజీవ్, అశోక్, ఈస్టర్, సాగర్, టంగుటూరి ప్రకాశం పంతులు వేషధారణ, తెలుగుతల్లి వేషధారణతో విద్యార్థులు అలరించారు. అనంతరం మానవహారం చేశారు.

జిల్లా సమీక్షా కమిటీ సమావేశంలో మైదుకూరు ఎమ్మెల్యే పుట్టా సుధాకర్ యాదవ్



(షణ్ముఖ వెలుగు స్టాఫ్ రిపోర్టర్, కడప, సెప్టంబర్ 29)
వైఎస్ఆర్ కడప జిల్లా సమగ్ర అభివృద్ధి, ప్రభుత్వ శాఖల పనితీరు, అభివృద్ధి కార్యక్రమాల పురోగతిపై కడప కలెక్టరేట్‌లోని పీజీఆర్ఎస్ హాలులో మంగళవారం జిల్లా సమీక్షా కమిటీ సమావేశం నిర్వహించారు. రాష్ట్ర బీసీ సంక్షేమ, చేనేత జౌళి శాఖల మంత్రి, జిల్లా ఇన్‌చార్జి మంత్రి ఎస్ సవిత అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో మైదుకూరు ఎమ్మెల్యే పుట్టా సుధాకర్ యాదవ్ పాల్గొన్నారు. జిల్లా కలెక్టర్ డాక్టర్ శ్రీధర్ చెరుకూరి ఆధ్వర్యంలో జరిగిన సమావేశంలో వివిధ శాఖల అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాల అమలు, పెండింగ్ పనులు, ప్రగతి తదితర అంశాలపై శాఖల వారీగా సమీక్షించారు. జిల్లాలో జరుగుతున్న అభివృద్ధి పనులు, ప్రభుత్వ పథకాల అమలు, వివిధ శాఖల ప్రగతిని అధికారులు ప్రజాప్రతినిధులకు వివరించారు. ఈ సందర్భంగా మైదుకూరు నియోజకవర్గానికి సంబంధించిన అభివృద్ధి పనులు, తాగునీరు, సాగునీరు, రహదారులు, విద్య, వైద్యం, మౌలిక వసతులకు సంబంధించిన పలు అంశాలను ఎమ్మెల్యే పుట్టా సుధాకర్ యాదవ్ అధికారుల దృష్టికి తీసుకెళ్లారు. పెండింగ్‌లో ఉన్న పనులను వేగవంతం చేసి, ప్రజల అవసరాలకు అనుగుణంగా సమస్యలను ప్రాధాన్యతా క్రమంలో పరిష్కరించాలని కోరారు. ప్రభుత్వ సంక్షేమ పథకాలు, అభివృద్ధి ఫలాలు ప్రజలకు పూర్తిస్థాయిలో అందేలా అధికారులు సమన్వయంతో పనిచేయాలని ఎమ్మెల్యే సూచించారు. నియోజకవర్గ అభివృద్ధికి అవసరమైన ప్రతిపాదనలపై సంబంధిత శాఖలు త్వరితగతిన చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ సమావేశంలో పలువురు ప్రజాప్రతినిధులు, జేసీ డా. నిధీ మీనా, రాజంపేట సబ్ కలెక్టర్ హెచ్.ఎస్. భావన, డీఎఫ్ఓ గరుడ్ సంకేత్ సునీల్, డీఆర్వో మల్లికార్జునుడు, ఆర్డీవోలు, వివిధ శాఖల జిల్లా అధికారులు పాల్గొన్నారు.

ముగిసిన ఎస్ఎంసి ఎన్నికలు
కోరం లేక మూడు పాఠశాలల్లో నిలిచిన ఎన్నిక


(షణ్ముఖ వెలుగు, తర్లుపాడు, సెప్టంబర్ 29)
ప్రభుత్వ విద్యా రంగ వ్యవస్థ పటిష్ట పరిచేందుకు విద్యతో పాటు అన్నివిధాల మౌలిక వసతులతో అభివృద్ధిపథంలో నడవాలన్న దృక్పథంతో నేడు రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన ఎస్ఎంసి చైర్మన్‌ల ఎన్నికలు ప్రశాంతమైన వాతావరణంలో ఉత్సాహపరితంగా జరిగాయి. మండలంలో 39 మండల ప్రాథమిక పాఠశాలలు, ఒక యూపీ పాఠశాల, 11 ఉన్నత పాఠశాలలు మొత్తం 51 పాఠశాల ఉండగా అందులో తుమ్మల చెరువు, గానుగ పంట గ్రామాలలోని రెండు జిల్లా పరుస్తున్నత పాఠశాలలో, మంగలకుంట మండల ప్రాథమిక పాఠశాలలో కోరం లేక ఎస్ఎంసి ఎన్నికలు జరగలేదు. మిగిలిన అన్ని పాఠశాలలో గతంలో మాదిరిగా కాకుండా ఎలాంటి ఘర్షణ వాతావరణం లేకుండా, శాంతియుతంగా, సజావుగా ఎస్ఎంసి ఎన్నికలు ప్రశాంతమైన వాతావరణంలో వైభవోపేతంగా, ఉత్సాహంగా జరిగాయి. దీంతో ఆయా పాఠశాలల ప్రధానోపాధ్యాయులు ఊపిరి పీల్చుకున్నారు. ఈ ఎన్నికల్లో ఎక్కువ శాతం టిడిపి పార్టీకి చెందిన వారే పాఠశాల ఎస్ఎంసి చైర్మన్, వైస్ చైర్మన్ కావడం విశేషం. ఈ సందర్భంగా మండల కేంద్రమైన తర్లుపాడు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయుడు, మిగిలిన పాఠశాల ప్రధానోపాధ్యాయులు అందరు మాట్లాడుతూ ఎస్ఎంసి చైర్మన్లు, వైస్ చైర్మన్లు ఆయా పాఠశాలల్లోని ప్రధానోపాధ్యాయులతో మమేకమై సమిష్టిగా మంచి సలహాలు సంప్రదింపులు చేసుకొని పాఠశాలలో మౌలిక వసతులు, విద్యార్థుల ఎక్కువ శాతం పాఠశాలలకు వచ్చే విధంగా, వారి యొక్క పలుకుబడిని ఉపయోగించి దాతల ఆర్థిక సహాయ సహకారాలతో పాఠశాలలన్నీ సర్వతో ముఖంగా అభివృద్ధిపథంలో నడిపేందుకు శక్తి వంచనలేకుండా కృషి చేయాలని ఆకాంక్షించారు.అందుకు తర్లు పాడు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలోజరుపుకున్న వజ్రోత్సవ వేడుకలే కారణమని ఎంసుధాకర్ తెలిపారు. ఈ పాఠశాల ఎస్ఎంసి చైర్మన్‌గా నూతనంగా పఠాన్ ఫిరోజ్ ఖాన్, వైస్ చైర్మన్‌గా సిహెచ్ మాధవి, కమిటీ సభ్యులందరూ ప్రభుత్వ నిబంధనలకు అనుగుణంగా ఏకగ్రీవంగా ఎన్నికకావడం జరిగింది. హిందూ ఎలిమెంటరీ పాఠశాలలో చైర్మన్‌గా గోసు నరసింహ, వైస్ చైర్మన్ గా మంచాల ఎస్తేరమ్మ, ఉర్దూ పాఠశాలలో చైర్మన్‌గా షేక్ వనం కరిముల్లా, వైస్ చైర్మన్ పోలు దేవ కుమారి, ఎస్సీపాలెంలోని మండల ప్రాథమిక పాఠశాల చైర్మన్‌గా పులుకూరి ఎలిజిబెత్, వైస్ చైర్మన్‌గా పులికూరి సరోజమ్మలు, బాలికలపాఠశాల చైర్మన్‌గా గునిపాటి గురవయ్య, వైస్ చైర్మన్‌గా చల్లగాలి లక్ష్మీదేవి లు, జగన్నాధపురం మండల ప్రాథమిక పాఠశాల చైర్మన్‌గా ముక్కెర కరుణాకర్, వైస్ చైర్మన్‌గా గర్నెపూడి సునీతలు, ఇదే విధంగా మండలంలో అన్ని పాఠశాలల ఎస్ఎంసి చైర్మన్ ఎన్నికలు సజావుగా ఎక్కువ శాతం ఏకగ్రీవాల్తో చైర్మన్, వైస్ చైర్మన్లు, కమిటీసభ్యుల నియామకాలు సజావుగా కొనసాగాలని సంబంధిత అధికారులు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఆయా గ్రామాలలోని ఇరు పార్టీల నాయకులు విద్యార్థుల తల్లిదండ్రులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.





వైసీపీకి చెందిన అభ్యర్థులు ఏకగ్రీవం

(షణ్ముఖ వెలుగు, పెద్దారవీడు, సెప్టంబర్ 29)
మండలంలోని బద్వీడు చర్లపల్లి, మద్దలకట్ట, గొబ్బూరు, స్థానికవరం,తోకపల్లి, ఆరవీడు,చట్లమీట్ల పంచాయతీలో మండల పరిషత్ హైస్కూల్ విద్యా కమిటీ చైర్మన్‌గా వైఎస్ఆర్సిపి పార్టీ మద్దతు తెలిపిన అభ్యర్థి తిరుమలరెడ్డి కాశిలక్ష్మి, రాజంపల్లి గ్రామానికి చెందిన వైఎస్ఆర్సిపి మద్దతుదారుడు కవలకుంట్ల మల్లయ్యలు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా తిరుమలరెడ్డి కాశిలక్ష్మి, కవలకుంట్ల మల్లయ్యను మండల వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు, రాష్ట్ర యువజన విభాగ కార్యదర్శి ఏరువా సేనారెడ్డి ఆధ్వర్యంలో ఎన్నుకోవడం జరిగింది. అనంతరం గ్రామ పార్టీ వైఎస్ఆర్సిపి నాయకులు అభినందించి శుభాకాంక్షలు తెలిపారు. ఏకగ్రీవంగా ఎన్నికైన సందర్భంగా ఆయనకు హృదయపూర్వక అభినందనలు తెలియజేస్తూ భవిష్యత్తులో విద్యా కమిటీ చైర్మన్‌గా విజయవంతంగా బాధ్యతలు నిర్వహించాలని ఆకాంక్షించారు.





బీసీ సంక్షేమ సంఘం అధ్యక్షుడిగా లక్ష్మణ్





(షణ్ముఖ వెలుగు, మాచర్ల టౌన్, సెప్టంబర్ 29)
బీసీ సంక్షేమ సంఘం మాచర్ల నియోజకవర్గ అధ్యక్షుడిగా భీమవరపు లక్ష్మణ్, వర్కింగ్ ప్రెసిడెంట్ గా బత్తుల బాబురావు, జిల్లా కార్యదర్శిగా భీమవరపు శ్రీనివాసరావు, పట్టణ మహిళా అధ్యక్షురాలిగా పగడాల విజయలక్ష్మీ లను ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా మంగళవారం రైల్వే స్టేషన్ రోడ్డులోని బీసీ సంక్షేమ సంఘం కార్యాలయంలో మంగళవారం జరిగిన సమావేశంలో ఈ పదవులను ఎంపిక చేస్తూ బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు జింకల నాగేశ్వరరావు ప్రతిపాదించగా, రాష్ట్ర కార్యదర్శి బృంగా రమణారావు బలపరిచారు. అనంతరం పల్నాడు జిల్లా అధ్యక్షులు బిళ్ళకంటి శ్రీనివాసరావు, రాష్ట్ర అధికార ప్రతినిధి బాదుగున్నల శ్రీనివాసరావులు ఈ నియామకాన్ని ఆమోదించారు. అనంతరం ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి బీసీ పెద్దలు మాట్లాడుతూ బీసీ హక్కులను కాపాడుకుంటూ, బీసీ చట్టాన్ని, ఎన్నికల్లో రిజర్వేషన్ సాధించేలా సభ్యులు కృషి చేయాలని సూచించారు. ఈ సందర్భంగా నూతనంగా ఎన్నుకున్న కార్యవర్గ సభ్యులను పలువురు ఘనంగా సన్మానించి, శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా బీసీ సంక్షేమ సంఘం మహిళా అధ్యక్షురాలు కదం నాగజ్యోతి, జిల్లా అధికార ప్రతినిధి బాదంబాయ్, మాచర్ల మండల అధ్యక్షులు వెంకట్రామయ్య, పట్టణ అధ్యక్షులు పోతులూరి పిచ్చయ్య, గోలి శ్రీనివాసరావు, శ్యామసుందరాచారి, తదితరులు పాల్గొన్నారు.

అంగన్వాడీ ఉత్సవ్ నిర్వహణ



(షణ్ముఖ వెలుగు, చిన్నగంజాం, సెప్టంబర్ 29)
మండలంలోని పెదగంజాం సెక్టార్ కాటంవారిపాలెం అంగన్వాడి కేంద్రం నందు పోషణ మాసోత్సవాల్లో భాగంగా "అంగనవాడి-ఉత్సవ్" కార్యక్రమన్ని మంగళవారం ఐసిడిఎస్ సిడిపిఓ సులోచన రాణి అధ్యక్షతన నిర్వహించారు. ఈ సందర్భంగా సిడిపిఓ మాట్లాడుతూ అంగన్వాడీ కేంద్రాల ద్వారా అందుతున్న పౌష్టికాహారం,మాతృ సంరక్షణ, వాక్సినేషన్, గర్భిణీ, బాలింతలు, 6-3 సం. పిల్లలకు ఇంటికి ఇచ్చే పోషక పదార్థాలు గురించి తల్లిలకు అవగాహన కల్పించారు. పోషణ్ మసోత్సవాలు సందర్భంగా అంగన్వాడీ కార్యకర్తలు తయారు చేసిన వంటకాలను ప్రదర్శన అహుతులను అలరించింది. ఈ కార్యక్రమంలో సిడిపిఓ సులోచన రాణి, సూపర్వైజర్లు వాణి శ్రీ, సమలత, తల్లులు హాజరయ్యారు.